నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 26 నవంబర్ 2025 15 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

# స్థానిక పోరుకు మోగిన నగారా





**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళ వారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వివరాలను వెల్లడించారు.సర్పంచ్ ఎన్నికలు మూడు దశల్లో జరగనున్నాయి. తెలంగాణలో గ్రామీణ అభివృద్ధి, స్థానిక పాలనలో కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడింది. మూడు దశల్లో జరిగే సర్పంచ్ ఎన్నికలు గ్రామస్థాయి ప్రజాస్వామ్యానికి దర్పణంగా నిలుస్తాయి.ఈ ఎన్నికల్లో గెలిచే నాయకులు కేవలం రాజకీయ స్థాయిలో కాకుండా, ప్రజల సమస్యలు పరిష్కరించడంలోనూ ముందుండాల్సిన అవసరం ఉంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రకారం అవకాశం లభించడంతో పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది.గ్రామీణ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించే వేదికగా నిలిచే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ దిశను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

**గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత**

నామినేషన్ల స్వీకరణ: నవంబర్ 27
స్వీకరణకు చివరి తేదీ: నవంబర్ 29
పరిశీలన:నవంబర్ 30
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 03
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ- నవంబర్ 30
చివరి తేదీ: డిసెంబర్ 02
పరిశీలన:డిసెంబర్ 03
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 06
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 14

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత**

నామినేషన్ల స్వీకరణ- డిసెంబర్ 03
చివరి తేదీ: డిసెంబర్ 05
పరిశీలన: డిసెంబర్ 06
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 09
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 17

- స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీ.
- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు.
- 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు.
- డిసెంబర్ 11,14,17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు.
- పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు.

## నాసిరకమైన కట్టడాలతో బీఆర్ఎస్ అక్రమార్జనకు తెర

- నిర్మాణాలు కూలడం పరిపాటిగా మారాయి
- గతంలో బ్రిడ్జి, నేడు డబుల్ బెడ్ రూం కూలడం శోచనీయం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

2లో

సూర్య, వేములవాడ





చెక్ డ్యాం ధ్వంసం ముమ్మాటికీ

## ఇసుక మాఫియా చర్యే

- చెక్ డ్యాంను కూల్చివేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి
- కేసీఆర్ కడితే.. రేవంత్ రెడ్డి కూలుస్తున్నాడు
- టెర్రరిస్టులను మించిపోతున్న ఇసుక మాఫియా
- చెక్ డ్యాం నాణ్యత లేకుంటే.. రాఘవ కన్ స్ట్రక్షన్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

2లో



సూర్య, జమ్మికుంట రూరల్



బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే....

## రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులిస్తా

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నజరానా
- మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదని వెల్లడి
- ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షల ఇన్సెంటివ్ ఇస్తానని మాట తప్పిన బీఆర్ఎస్

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

2లో



### బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే....

# రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులిస్తా

**- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నజరానా**

**- మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదని వెల్లడి - ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షల ఇన్సెంటివ్ ఇస్తానని మాట తప్పిన బీఆర్ఎస్**

**- కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా నిధుల్లేవు - ఎన్నికలు జరిగేది కూడా కేంద్ర నిధుల కోసమే**

**- పొరపాటు చేస్తే 5 ఏళ్ల నరక యాతన తప్పదు..**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే... ఆ గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.10 లక్షల నిధులను అందజేస్తానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. తాను ఒక్కసారి మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ప్రజలను ఏకం చేసి అభివృద్ధి వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించేందుకే ఈ నిధులను ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షల ప్రోత్సాహక నిధులిస్తామని హామీ ఇవ్వడంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 70 గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేశారు. కానీ ఐదేళ్లయినా ఆయా గ్రామాలకు కేసీఆర్ ప్రభుత్వం నయాపైసా ఇవ్వకుండా మొండి చేయి చూపింది. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సైతం ఏకగ్రీవం పేరుతో నజరానా ప్రకటించి మోసం చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల మాటలు నమ్మి ఏకగ్రీవం చేసిన పంచాయతీల ప్రజలు ఆర్థికంగా నష్టపోయారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. దయచేసి ఈ ఎన్నికల్లో మరోసారి మోసం చేసేందుకు ఆ రెండు పార్టీలు మళ్లీ ప్రలోభ పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరుతున్నా అని అన్నారు.భారతీయ జనతా పార్టీ మాట ఇస్తే తప్పదు. మీ బండి సంజయ్ ఎన్నడూ చేసేదే చెబుతాడు. చెప్పేదే చేస్తాడు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులుగా ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులిస్తానని మాట ఇస్తున్నా. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజల ముందు కొన్ని వాస్తవాలు ఉంచుతున్నా. కాంగ్రెస్ 2 ఏళ్ల పాలనలో గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇయ్యలేదు. "రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసల్లేవు. నన్ను కోసినా నయాపైసా రాదు"అని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనం. అట్లాగే బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలోనూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసా ఇయ్యలేదు. అప్పులు తెచ్చి అభివృద్ధి చేసిన



సర్పంచులకు బిల్లులు రాక అప్పులపాలై ఆత్మ హత్య చేసుకునే దుస్థితి ఏర్పడటమే నిదర్శనం. ఈ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేసినట్లయితే... ఆయా గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తా. పూర్తిస్థాయిలో ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తా. దీంతోపాటు కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నందున కేంద్రాన్ని ఒప్పించి మరిన్ని నిధులు తెచ్చి పంచాయతీల అభివృద్ధికి క్రుషి చేస్తా అని అన్నారు. నిధులు ఇచ్చేది, తెచ్చేది బీజేపీ మాత్రమే. మరి అట్లాంటప్పుడు ఇతర పార్టీలు బలపర్చిన అభ్యర్థులకు ఓటేసి ఏం లాభం? పొరపాటున కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే కొత్తగా నిధులు రాకపోగా, కేంద్రం నుండి వచ్చే నిధులను కూడా దారి మళ్లించే ప్రమాదముంది. అందుకే మాయ మాటలు నమ్మకండి. ప్రలోభాలకు మోస పోకండి. పొరపాటు చేస్తే 5 ఏళ్ల పాటు నరక యాతన తప్పదు. అందుకే ఆలోచించి నిర్ణయం తీసుకోండి. బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు ఓటేసి గెలిపిద్దాం. మన గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.

# చెక్ డ్యాం ధ్వంసం ముమ్మాటికీ ఇసుక మాఫియా చర్యే

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ధ్వంసం ముమ్మాటికీ ఇసుకమాఫియా చర్యే అని, కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో ఇసుక మాఫియా రెచ్చిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. మంగళవారం తనుగుల చెక్ డ్యామ్ ను పరిశీలించి, ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెక్ డ్యాంను ఇసుక మాఫియా బాంబులతో కూల్చివేసినట్లు స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. ఇసుక కోసం చెక్ డ్యాంను బాంబులతో పేల్చివేసి రైతులను నడిరోడ్డుపై నిలబెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇసుక మాఫియా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మాఫియాకు అండదండగా ఉంటూ వారిని ప్రోత్సహించడం వలన ఇలాంటివి జరుగుతున్నాయని అన్నారు. చెక్ డ్యాం ధ్వంసంతో సుమారు 20,000 ఎకరాలు సాగుకు నోచుకోకుండా అయిందని, సుమారు 24 కోట్లు వృథా అయ్యాయని అన్నారు. భాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితుల నుంచి రూ.24 కోట్లు వసూలు చేయడంతో పాటు కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. క్టెసీఆర్ హయాంలో కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టును కట్టి లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని గుర్తు చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టులతో పాటు తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్నో కట్టడాలు కట్టారని, కాంగ్రెస్ పాలనలో కూల్చడం మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. దేశాల మధ్య యుద్ధం జరిగినప్పుడు యుద్ధనీతి పాటిస్తూ నీటి ప్రాజెక్టులను ముట్టుకోరని అన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వానికి నీతిలేదని అన్నారు. టెర్రరిస్టులు సైతం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడరని, ఇసుక మాఫియా టెర్రరిస్టులను మించిపోయారని, రైతుల పంటలకు అవసరమయ్యే నీటిని వృథా చేశారని అన్నారు. చెక్ డ్యాం పేల్చివేసి మూడు రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు కూల్చిన వారిని గుర్తించకపోవడం సిగ్గుచేటని అన్నారు. స్థానిక రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం నిద్ర పోతుందా అంటూ ప్రశ్నించారు. పెద్దపల్లి ప్రాంతంలోని హుస్సేన్ మియా చెక్ డ్యాం కూల్చి వేసినప్పుడు పట్టించు కొని ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదని అన్నారు.నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సంవత్సరానికి ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తానని చెప్పి, రెండు సంవత్సరాలు గడిచిన లక్ష ఎకరాలకు కూడా నీళ్లు అందించలేదంటూ మండిపడ్డారు. కాలే శ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కుంగినా ఇప్పటి వరకు మరమ్మత్తు చేయించడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోతే, కాళేశ్వరంలో భాగమైన మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి 8వేల కోట్లు వెచ్చించి హైదరాబాదులోని మూసికి నీళ్లు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద రెండు పిల్లర్లు కూడా ఇలానే పేల్చిం ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన రెండు పిల్లర్లు కూలినప్పుడు కూడా ఆ ప్రాంతంలో అర్ధరాత్రి పెద్ద శబ్దాలు వచ్చాయని అక్కడి ప్రజలు చెప్పారని అన్నారు. వెంటనే ఈ ప్రాంతంలో కాఫర్ డ్యాం నిర్మించి, 20వేల ఎకరాలకు నీళ్లు అందించాలని అన్నారు. హైదరాబాద్ లో హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. ఇక్కడ చెక్ డ్యాంలను కూలగొడుతున్నారని అన్నారు. రైతులను రాజులను చేయాలని, పంటలను సస్యశ్యామలం చేయాలని మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో ప్రాజెక్టులు, చెక్ డ్యాంలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ కట్టుడు, కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టుడు జరుగుతుందని అన్నారు. నిర్మాణం సరిగా జరగకపోతే నిర్మించిన రాఘవ కన్ స్ట్రక్షన్ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నో పనులను దక్కించుకున్న ఆసంస్థ టెండర్లను రద్దు చేయాలని అన్నారు. అధికార పార్టీ నాయకులు దీని వెనుక ఉన్నారు కాబట్టే విచారణ జరగడంలేదని అన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరపాలని అధికారులను హెచ్చరించారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులకు ఇసుక మాఫియా ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు వాటాలే ముఖ్యం తప్ప రైతుల ప్రయోజనాలు ముఖ్యం కాదని అన్నారు. ఈ విషయం పై బీఆర్ఎస్ పోరాటాలకు సైతం సిద్ధమని, అసెంబ్లీలోనూ ప్రశ్నిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చెక్ డ్యాం సందర్శనలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, దాసరి మనోహన్ రెడ్డి లతోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాసిరకమైన కట్టడాలతో బీఆర్ఎస్ అక్రమార్జనకు తెర

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్తో కలసి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టిన డబల్య బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలిస్తుండగా ఒక్కసారిగా ఫ్లోర్ కూలడం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటనపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందిస్తూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని పనులు చేపడుతున్నరని మేము చాలా సార్లు చెప్పామన్నారు. మేము గతంలో ఎన్నో సార్లు అనేక ఆందోళనలు చేశామని, దానికి నిదర్శనం ఈ రోజు పరిశీలిస్తుండగా బేస్ కూలిపోవడం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో అనేక నాణ్యత లేని కట్టడాలు కట్టారని, కమిషన్ ల కోసం నాసిరకంగా కట్టడాలు నిర్మించి అక్రమార్జనకు తెర లేపారని గుర్తు చేశారు. వారు కట్టిన కాళేశ్వరం కూలి పోయింది, నేడు డబల్ బెడ్ రూమ్ బేస్ మెంట్ కూలిపోయిందన్నారు. జిల్లా కలెక్టర్తో కలసి నేడు కలసి పరిశీలినకు వెళ్లామని, నిలుచుంటే అది కూలి పోయిందన్నారు.ప్రజా ప్రభుత్వంలో వాటిని తొలంగించి నూతన కట్టడాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం హయాంలో నాసిరకం కట్టడులు కట్టి అడ్డుగోలుగా సంపాదించారని, వాళ్ల పాలనలో కేవలం డబ్బు దోచుకోవడం కోసమే పనులు చేశారు కానీ ప్రజలపై ప్రేమతో ఏ మాత్రం కాదన్నారు.గతంలో కాంగ్రెస్ ేసిన ఆరోపణలు నేడు నిజం అయ్యాయని పేర్కొన్నారు.స్వంత ఇంట్లో కేటీఆర్ చెల్లి కవిత సైతం తెలంగాణ రాష్టం బంగారు తెలంగాణ కాలేదని, కేవలం కేటీఆర్ హరీష్ రావు కెసిఆర్ ఇల్లు మాత్రమే బంగారం అయ్యిందని తెలపడం జరిగిందన్నారు.కవిత వెళ్లిన ప్రతి చోట అవే ఆరోపణలు చేస్తున్నారని, దీంతో వేములవాడలో కూలిపోయిన వాటిపై స్పందిస్తుందని అనుకుంటున్నానని వాఖ్యానించారు.గత ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్ట్ లు ఇంకా ఎన్ని కూలుతాయో చూడాలని, గతంలో బిఆర్ఎస్ వారు కట్టిన బ్రిడ్జి కూడా కూలిపోయిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని, రాజన్న ఆలయాన్ని 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.

# విద్యార్థి దశలోనే మంచి, చెడుల పట్ల అవగాహన పెంచుకోవాలి

**- డిఎం, హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ**

**సూర్య, హుజురాబాద్:**

బాల్య, కౌమార దశలో ఉండే విద్యార్థులు ఆ దశలోనే ఏది మంచి... ఏది చెడు అనే అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలో స్నేహిత - 2 కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు బాల్యము, కౌమార దశలో అనేక సమస్యలు ఎదుర్కొంటారని, ముఖ్యంగా బాలికలు గుడ్ టచ్, బ్యాచ్ అనే తేడాలను తెలుసుకోవాలని సూచించారు. ఇలాంటి విషయమైనా తల్లిదండ్రులకు కానీ ఉపాధ్యాయులకు గాని తెలియజేయాలని పరిచయం లేని వ్యక్తులతో ఫోన్ సంభాషణలు చేయడం గాని చేయరాదని సూచించారు. మాయ మాటలు చెప్పి బాలికలను చాలా మంది మోసం చేయడానికి ప్రయత్నిస్తుంటారని, వీటిని పిల్లలు గమనించాలని, అటువంటి వారిని దూరంగా పెట్టాలని, వారిపై ఫిర్యాదు సైతం చేయవచ్చని అన్నారు. అనంతరం డాక్టర్ చందు మాట్లాడుతూ హైస్కూల్ దశలో ఉండే పిల్లలకు అనేక అనుమానాలు ఉంటాయని, అవి ఎవరిని అడగాలో తెలియని సందేహంలో కొట్టుమిట్టాడుతారని అన్నారు. అపరిచితులతో సన్నిహితంగా మెలగరాదని, తమ భవిష్యత్తుకు నష్టం కలిగించే ఎలాంటి అలవాట్లను చేసుకోరాదని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో అనేక వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. సిడిపిఓ మరాఠీ సుగుణ మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోనుకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ ఉంటుందని అన్నారు. కొంత మంది సోషల్ మీడియాలో పరిచయాలు పెంచుకొని తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి పాఠశాలలో ఫిర్యాదులు పెట్టే ఏర్పాటు చేయడం జరుగుతుందని, తమకు జరిగిన ఇబ్బందులను అందులో రాసి చీటీలు వెయ్యాలని, వెంటనే చర్యలు ఉంటాయని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ జరీనా, డాక్టర్ తులసీదాస్, మండల విద్యాధికారి శ్రీనివాస్, హెచ్ఇవో విజయేందర్ రెడ్డి, సూపర్ వైజర్ రమ్య, ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఖైరునిసా బేగం, హెల్త్ అసిస్టెంట్ సత్యం, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



### రాజన్న ఆలయ విస్తరణ

# పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది

**- అధికారులకు పలు సూచనలు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ.5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు



తెలిపారు.అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు. భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు.

**- భీమేశ్వర ఆలయంలో పూజలు**

భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విప్, ఇంచార్జి కలెక్టర్ కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ ను ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.







# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే - ప్రదేశాల్లో మద్యం సేవించిన 3740 మందిపై కేసులు నమోదు**

**- రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే హెచ్చరించారు.ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజల శాంతి భద్రతలు,రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచడం జరిగిందని, ఇందులో భాగంగా గడిచిన సంవత్సర కాలంలో 3740 మందిపై పెట్టి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రదేశాలపై సమాచారం సేకరిస్తున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు



.ముఖ్యంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి మరింత సమర్ధవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని క్రమం తప్పకుండా గుర్తించడంతో పాటుగా పెట్రో కార్స్,బ్లూ కోల్ట్ పోలీస్ సిబ్బంది బహిరంగ ప్రాంతాలలో మద్యం సేవించే ప్రాంతాల్లో నిఘా కఠినతరం చేయడం జరుగుతుందన్నారు.

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు**

రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిధిలో ప్రతి రోజుల వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదని,గడిచిన ఏడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 10980 మంది పట్టుబడ్డారన్నారు. పట్టుబడ్డ వారికి జరిమానాలు విధించడంతోపాటు 260 మందికి జైలు శిక్షలు కూడా విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగు తుందని, జిల్లాలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటుగా,మద్యం సేవించి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# డబుల్ బెడ్‌రూం నివాసాలపై అనుమానాలు

**- సిపిఐ(ఎం) జిల్లా నాయకులు ఎల్లారెడ్డి, ముక్తికాంత్ అశోక్**

**సూర్య, వేములవాడ**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన 144 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు ప్రస్తుతం అనేక అనుమానాలకు కారణమవుతున్నాయని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు ఎల్లారెడ్డి, ముక్తికాంత్ అశోక్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిర్మాణాలను పరిశీలిస్తున్న సమయంలో పెద్ద ప్రమాదం తప్పిన ఘటన వెలుగులోకి వచ్చింది. పరిశీలన జరుగుతున్న క్షణాల్లోనే ఫ్లోరింగ్ స్లాబ్ కుంగిపోవడం అక్కడికక్కడే అధికారులను, ప్రజానాయకులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటనతో నిర్మాణాల నాణ్యతపై ప్రజల్లో, నాయకుల్లో తీవ్రమైన అనుమానాలు మరింత బలపడ్డాయి అన్నారు. నల్లరేగడి భూముల్లో ఈ తరహా భారీ నిర్మాణాలు సాధారణంగా ఆమోదయోగ్యం



కావని, నిర్మాణాల స్థిరత్వాన్ని నిర్ధారించడానికి సాయిల్ టెస్ట్ తప్పనిసరి, కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇది సమర్థవంతంగా నిర్వహించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి, అవసరమైతే పాత నిర్మాణాలను తొలగించి, కొత్త డిజైన్‌లతో, శాస్త్రీయ ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## డిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన సంగీతం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్ మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సంగీతం శ్రీనివాస్‌కి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కృషి చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ పేద ప్రజలకు సేవ చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలపై ప్రజలకు సమాచారం అందిస్తూ,అర్హులకు అందేలా కృషి చేయాలని కోరారు.పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలని,యువతకు పార్టీలో పెద్దపీట వేయాలని కోరారు.అన్ని వర్గాల వారిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లాలో మరింత బలోపేతం అయ్యేలా ముందుకు సాగాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చురుకైన పాత్ర పోషిస్తూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 30న రాష్ట్ర వాలీబాల్ క్రీడా పోటీలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 30న రాష్ట్ర వాలీ బాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నమనేని శ్రీకుమార్ తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీ కుమార్ మాట్లాడుతూ ఈనెల 30 నుండి నాలుగు రోజులపాటు జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇట్టి క్రీడలు ముష్టిపల్లి మినీ స్టేడియంలో జరు గుతాయని అన్నారు.రాష్ట్ర నలుమూలల నుండి హాజరయ్యే క్రీడాకారులకు ఘన స్వాగతం పలికేందుకు అన్ని వర్గాల ప్రజలు భారీగా హాజరుకావాలని పిలుపు నిచ్చారు. నాలుగు రోజులపాటు జరిగే క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింతకింది శ్యామ్, దర్శనాల రామస్వామి, మాదాసు లక్ష్మణ్,కోడం శ్రీనివాస్,గుడ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ ఇల్లే గ్రంథాలయం...

**- పుస్తక భాండాగారంగా మార్చిన తీరు అమోఘం**

**సూర్య,వేములవాడ**

తన ఇల్లునే గ్రంథాలయంగా మార్చుకొని తన తల్లిదండ్రులు వీరగోని హనుమమ్మ బసవ య్యల పేరు మీదుగా (ఉచితంగా) పౌర గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకొని వేములవాడ పట్టణంలో 50-సంవత్సరాలుగా సేవలందిస్తూ ఎందరుకు ఆదర్శంగా నిలుస్తున్నాడు రిటైర్డ్ టీచర్ వీరగోని ఆంజనేయులు గౌడ్. పట్టణంలోని ద్రోణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా గ్రంథాలయానికి చేరుకొని సుమారు రెండు లక్షల పుస్తక భాండాగారాన్ని చూసి తరించారు. విద్యార్థులతో తన జీవితా అనుభవాలతో పాటు పుస్తక సేకరణ అభిరుచులను పంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఇల్లే గ్రంథాలయంగా చేసుకొని తాళపత్ర పురాతన గ్రంథాలతో పాటు అనేకమైన కాంపిటేటివ్6 పుస్తకాలను చూసి ఉపాధ్యాయులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విజయవంతంగా వృద్ధాప్యంలో కూడా పౌర గ్రంథాలయాన్ని నడిపిస్తున్న తీరు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని ద్రోణ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కొడుక రమేష్,డైరెక్టర్ ఉగిలే నాగరాజులు అన్నారు. రిటైర్డ్ టీచర్ ఆంజనేయులు గౌడ్ విద్యార్థులకు పలు విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు. ద్రోణ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ లక్ష్మి, ఉపాధ్యాయలు, విద్యార్థులు ఉన్నారు.



### కోటి మంది మహిళలను

## కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆద్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలో 2434 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 12 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యంకు ముందు, స్వాతంత్ర్యం తర్వాత ఇందిరమ్మ కుటుంబం చేసిన త్యాగం, పాలన విధానం వెల కట్టలేనిది అని అన్నారు. దేశంలో తొలి మహిళ ప్రధానిగా, ఉక్కు మహిళగా స్వర్గీయ శ్రీమతి ఇందిరమ్మ ఖ్యాతి గడించిందన్నారు. ఇందిరమ్మ పాలనలో గరిబీ హఠావో, బ్యాంకుల జాతీయాకరణ లాంటి ప్రజా ఉపయోగ విధానాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం రు. 5 లక్షలు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని, అధికారులు బిల్లులు తొందరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ రాజ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని మహిళలకు పెట్రోల్ బంక్‌ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్, స్కూల్ యూనిఫామ్‌లు, మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. వడ్డీ లేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా, మండల, గ్రామ సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్స్ తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి ఎస్ లత**

**సూర్య,రాయికల్**

కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత అన్నారు.రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నా దృష్ట్యా రైతులు ధాన్యం ఆరబోసుకుని,తేమ శాతం వచ్చేలా సహకరించాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. దళారులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు.ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేందుకు రైస్ మిల్లర్స్ అందరూ సహకరించాలన్నారు.మిల్లర్స్ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నాణ్యమైన గోనె సంచులు పంపాలని అన్నారు.తేమ శాతంలో తేడాలు రాకుండా జాగ్రత్త వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని,రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు శ్రీనివాస్,సెంటర్ ఇంచార్జులు, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో విద్య,వైద్యానికి, మహిళా సంక్షేమానికి పెద్ద పీట

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**

రాష్ట్రంలో విద్య,వైద్యానికి,మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేయడం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణ శివాజీ రెడ్డి గార్డెన్స్‌లో రాయికల్ మండలానికి చెందిన 142 మంది ఆడబిడ్డలకు,రాయికల్ పట్టణానికి చెందిన 35 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. అలాగే 25 మందికి మంజూరైన 25 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులని,11 మందికి మంజూరైన 2 లక్షల 65 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ మండలంలో మొత్తం 910 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగిందని,నేడు 142 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రొసీడింగ్ పత్రాలను ఇవ్వడం ఆనందదాయకం గా ఉందన్నారు.18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ప్రభుత్వం ఇస్తుందని,మొదటగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్నాం అన్నారు.రాష్ట్రంలోనే జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక పల్లె దవాఖానలు మంజూరు చేయడం జరిగిందని,రాష్ట్రంలో విద్య వైద్యానికి మహిళా సంక్షేమాకి పెద్ద పీట వేస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అండగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్,తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మ, ఏఈ ప్రసాద్, పాక్స్ చైర్మన్‌లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు, రవీందర్ రెడ్డి,సురేందర్ నాయక్, రాయికల్ పట్టణ మండల గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.బి.అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి,పిఏసిఎస్ చైర్మన్ రాజ లింగం,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,ముఖీద్, వేణు, సతీష్, శివ, జగదీష్, ప్రశాంత్, రాజేందర్, గణపతి,గంగారం నాయకులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ ప్రభుత్వ భూముల్లో మొరం తీస్తే చర్యలు

**సూర్య జగిత్యాల రూరల్**



జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెం 437 పరిసర ప్రాంత ప్రభుత్వ పట్టా భూములలో మొరం, గ్రావెల్ తీయుటకు అనుమతిలేదని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా అతిక్రమించిన వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకోబడునని, అందుకు ఉపయోగించిన వాహనాలను జప్తు చేయబడునని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి

**సూర్య మల్యాల**



ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్య క్రమం భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలోమహిళ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు దిండు ప్రవీణ్ కుమార్ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, సురేష్, కిషన్, గంగాధర్, పోచయ్య,మహిళా సంఘాల నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కుటుంబాల ఆడబిడ్డలకు ఆత్మబంధువు కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య ఎండపల్లి**



నిరుపేద కుటుంబాల ఆడబిడ్డలకు ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి పథకం వరం అని ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని,50 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సుమారుగా 50,05,800 విలువ గల చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఏ అనిల్ కుమార్, ఆర్ఐ అన్వేష్, ఏఎంసి చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,గూడ రామ్ రెడ్డి, ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేం దర్ రెడ్డి,గుడి చైర్మన్ పుదురి రమేష్,పోలోజు శ్రీనివాస్,మెరుగు మురళి గౌడ్, పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే చీరలు రుణాలు పంపిణీ

**సూర్య పెగడపెల్లి**



స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందేందుకే ఇందిరమ్మ చీరలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ మహిళలకు చీరలు గానీ మహిళా సంఘాలకు రుణాలు గాని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. నేడో రేపో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం చీరల పంపిణీ రుణాల పంపిణీ అంటూ నాటకాలు ఆడుతుందని అన్నారు. అధికారంలోకి రావడానికి ముందు మహిళలకు ఇచ్చిన హామీలు 500 రూపాయలకు సిలిండర్ నెలకు 2500 రూపాయలు నగదు జమ స్కూటీలు పంపిణీ హామీలు నెరవేర్చలేదని దసరా పండుగకి తెలంగాణ మహిళలకు చీరలు పంపిణీ చేయకుండా ఎన్నికల ముందు పంపిణీ చేస్తున్నారని అన్నారు. రెండు సంవత్సరాల నుండి తెలంగాణలోని క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా కానుకలు ఇచ్చినప్పుడు హిందువులకు ఎందుకు ఇవ్వలేదని హిందువులు ఏం పాపం చేశారని అన్నారు.తమది సెక్యులర్ ప్రభుత్వం, సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గం వారికి కానుకలు ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడం సెక్యులరిజం అంటే ఇదేనా అని ప్రశ్నించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతుంది

- కాంగ్రెస్ నాయకులకు రైతులకంటే ఇసుక మాఫియా ముఖ్యమా?
- కాంగ్రెస్ ప్రభుత్వం అండదండతోనే ఇసుక మాఫియా చెలరేగిపోతుంది
- చెక్ డ్యామ్‌లను కూల్చివేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**సూర్య ఓదెల**

తనుగుల, గుంపుల మధ్యగల చెక్ డ్యామ్ కూలిన సందర్భంగా మంగళవారం రోజు బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులు కూలిన చెక్ డాం ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అండదండతోనే ఇసుక మాఫియా చెలరేగిపోతుందని ఆయన అన్నారు. చెక్‌డ్యామ్‌ను ఇసుక మాఫియా బాంబులతో పేల్చేసిందని, దీంతో వేలాది మంది రైతులు నష్టపోయారని తెలిపారు. కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన చెక్‌డ్యామ్‌ను ఇలా పేల్చేయడం రైతులపై ప్రత్యక్ష దాడి అని అన్నారు.చెక్‌డ్యామ్ పేల్చివేయడంతో వందల ఎకరాలు సాగుకు ఇబ్బంది కలగడం దురదృష్టకరమని, ఈ దుండగులను వెంటనే అరెస్టు చేసి వారి వద్ద నుంచే నష్టం వసూలు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.కెసిఆర్ నిర్మిస్తే రేవంత్ రెడ్డి కూల్చే పాలన వచ్చింది" అని హరీష్ రావు ఎద్దేవా చేశారు.ఇసుక మాఫియా టెర్రరిస్టులను మించిపోయే విధంగా రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్నా, ప్రభుత్వం మాత్రం చేతులెత్తేసిందని మండిపడ్డారు. రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులు పక్కన పెట్టి ప్రభుత్వం నిద్రపోతుందా? అని ప్రశ్నించారు. హుస్సేన్ మియా చెక్‌డ్యామ్ కూల్చినప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుంటే ఈరోజు ఈ ఘటన జరిగేది కాదని హరీష్ రావు గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా ఇదే తరహాలో దాడులు జరిగాయేమో అన్న అనుమానం వస్తోందని, రెండు పిల్లర్లు కుంగిపోయినప్పటికీ ఇప్పటి వరకు మరమ్మతులు చేయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పిన ఏడాదికి ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్న హామీ పూర్తిగా ఫ్లాప్ అయినట్లు విమర్శించారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయిందని చెప్పి, అదే కాళేశ్వరం భాగమైన మల్లన్నసాగర్ నుంచి 8,000 కోట్లు ఖర్చు చేసి మూసి నదిలో నీళ్లు తీసుకురాగలమంటావా? అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని వెంటనే కాపర్ డ్యామ్ నిర్మాణం చేసి 2000 ఎకరాలకు నీరు అందించే చర్యలు ప్రారంభించాలి అని హరీష్ రావు డిమాండ్ చేశారు. హరీష్ రావు తో పాటు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు రవిశంకర్, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, వంగల తిరుపతిరెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## ఎంపీ వంశీకృష్ణకు ప్రోటోకాల్ ఉండదా?

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌పై సీఎస్‌కు ఫిర్యాదు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్

**సూర్య-గోదావరిఖని**



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ఒక ప్రజా ప్రతినిధి, ఎంపీ అనే విషయాన్ని జిల్లా అధికార యంత్రాంగం విస్మరించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ వంశీకృష్ణకు ప్రోటోకాల్ ఇవ్వని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం చీఫ్ సెక్రెటరీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎంపీగా ప్రజల ద్వారా ఎన్నికైన గడ్డం వంశీకృష్ణను అవమానపరిచే రీతిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్నారని అన్నారు. గతంలో కూడా ఎంపీ విషయంలో ప్రోటోకాల్ పాటించకపోవడంతో ఉన్నతాధికారుల హెచ్చరికతో కలెక్టర్ క్షమాపణలు చెపుతూ బహిరంగ ప్రకటన చేశారని, కానీ మళ్ళీ పాతపద్ధతిలోనే వ్యవహరించడం బాధాకరమని అన్నారు. ఇటీవల రామగుండం ప్రాంతంలో ఈఎస్ఐ హాస్పిటల్ స్థల పరిశీలనకు ఎంపీ వస్తున్నారనే ముందస్తు సమాచారం అధికారులకు ఉన్నప్పటికీ కనీస ఏర్పాట్లు చేపట్టలేదని, చీకట్లో స్థల పరిశీలన చేసే దుస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పెద్దపల్లి, అంతర్గాం, పాలకుర్తి ప్రాంతాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలకు కూడా ఎంపీని ఆహ్వానించలేదని, ఇది గర్హనీయం అన్నారు. ఒకసారి తప్పు చేసి క్షమాపణలు చెప్పిన కలెక్టర్ పదేపదే అదే తప్పు చేస్తున్నారని, అలాంటి కలెక్టర్‌పై విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మల్లికార్జున్ సీఎస్‌కు పంపిన ఫిర్యాదులో కోరారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య-సుల్తానాబాద్**



పట్టణంలోని శాస్త్రీ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ వ్యవస్థాపకులు సాయిరీ పద్మ మహేందర్ దంపతులు ఎమ్మెల్యే విజయ రమణరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు, గురుస్వామి మిట్టపల్లి మురళీధర్, యంత్ర ప్రతిష్టాపకులు, ఆధర్వణ వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ శర్మ, ఆలయ పురోహితులు గూడ రమేష్ శర్మ, శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ మారవేణి లచ్చయ్య, ఆలయ చీఫ్ అడ్వైజర్ కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), ముస్త్యాల రవీందర్, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముత్తారం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డీసీపీ

**సూర్య ముత్తారం**



ముత్తారం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన నూతన డిసిపి భూక్య రామ్ రెడ్డి. పెద్దపల్లి జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా ముత్తారం మండలంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారంకి కృషి చేస్తూ బాధితులకు పోలీసులు పై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఎస్ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, సీఐ బి.రాజు ఉన్నారు.

## వింత మేకపిల్ల జననం... మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో వింత మేక పిల్ల జన్మించి మృతి చెందింది. మంగళవారం కొండవేన సుధాకర్ కి చెందిన మేకల మందిలో రెండు తలలు, నాలుగు చెవులు, నాలుగు కాళ్లతో ఈ మేక పిల్ల జన్మించింది. కొద్దిసేపటికే మృతి చెందింది. జనాలు తండోపతండాలుగా వెళ్లి చూస్తున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు యూనిఫాం అందజేత

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవాపూర్ లో మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫాం, షూలతో పాటు నిత్యావసర సరుకులను జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు. గ్రామపంచాయతీలలో పనిచేసే వర్కర్స్ అందరు ఆరోగ్యంగా ఉంటేనే వారి పనితీరు మెరుగుగా ఉండి గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని డిపివో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తూము రవిందర్,బిల్ కలెక్టర్ బుచ్చయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కాంటాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కాంటాలను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు సూచించారు. మంగళవారం మండలంలోని పెగడపల్లి, శ్రీరాంపూర్, గంగారం గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యాన్ని కాంటాలు వేసే విధానాన్ని రైతులను, హమాలీలను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు కాంటాలు పూర్తికాగానే ట్రక్ సీట్ అందజేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్,ఆర్ఐ అలీ, సీఈవో కోలేటి శ్రీనివాస్, సిసి శా, ఆరెల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



బాలికలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే భవిష్యత్తులో మహిళా సాధికారతను సాధించవచ్చునని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా.దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జాబు సుచరిత అన్నారు. పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాలలో పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు బాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై రంగవల్లుల పోటీలు నిర్వహించారు. రంగవళ్ళులను రంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు సందేశాత్మకత ఉట్టిపడేట్టుగా అత్యంత ప్రతిభాపాటవాలు కనబరిచిన పిల్లలకు బహుమతులను అందించారు. విద్యార్థులకు బాలల హక్కులు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. మహిళలపై గృహహింస, వయోవృద్ధుల రక్షణ, దివ్యాంగులపై వివక్షను నిర్మూలించడానికి టోల్ ఫ్రీ నంబర్లను తెలియజేశారు. టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించిన వారి వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ జావీద్, ఉపాధ్యాయులు కూకట్ల తిరుపతి, బాదం జ్యోతి, కరాటే మాస్టర్ కొండిల్ల సదానందం, కాంపెల్లి కొమురయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణకు శ్రీకారం

## - మోడల్ చెరువు, గంగన కుంటలకు పునర్ వైభవం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని చెరువుల, కుంటల సుందరీకరణకు మున్సిపాలిటి అధికారులు శ్రీకారం చుట్టారు. హుజురాబాద్ మున్సిపాలిటి గతంలో లేని విధంగా 100 శాతం పైగా ఆస్తి పన్ను వసూలు చేయడంతో రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటిలో హుజురాబాద్ మున్సిపాలిటికి ప్రత్యేక స్థానం దక్కింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ అభివృద్ధి కోసం మంజూరు చేసింది. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్గా కేంసారపు సమ్మయ్య పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని ఆస్తిపన్నును గతంలో కన్నా 12 శాతం అధికంగా వసూలు చేయడంలో రికార్డ్ సృష్టించారు. హుజురాబాద్ మున్సిపాలిటి 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మూడు లక్షల రూపాయల వ్యయంతో హుజురాబాద్ పట్టణ శివారులోని మోడల్ చెరువు, గంగనకుంటలను సుందరీకరణ చేయడానికి సంకల్పించారు. ఈ నేపథ్యంలో మంగళవారం మోడల్ చెరువు కట్టకు ఇరువైపుల దట్టంగా పెరిగిన చెట్లను జెసిబి తో తొలగించే పనులు ప్రారంభించారు. హుజురాబాద్ ప్రాంత నీటి అవసరాల కోసం అత్యంత అవసరమైన మోడల్ చెరువు కోసం గతంలో స్థానిక నాయకులు పాదయాత్రలు, నిరాహార దీక్షలు చేశారు. అప్పటి పెద్దపల్లి ఎంపి సుగుణ కుమారి తన ఎంపి నిధుల నుండి కొంత నిధులు మంజూరు చేయగా మోడల్ చెరువు పనులు పూర్తి చేశారు. తర్వాత కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మోడల్ చెరువు అభివృద్ధి కోసం 2.25 కోట్ల రూపాయల నిధులతో మోడల్ చెరువు ఆధునికరణ కార్యక్రమాలు చేపట్టారు. చెరువు కట్ట పూర్తి చేసి, పక్కనే బతుకమ్మ ఆడుకోవడం కోసం మైదానం ఏర్పాటు చేయాలని భావించారు. కానీ ఎందుకో ఆ పనులు పూర్తి కాలేదు. చెరువు కట్ట పూర్తయిన దానిపై రోడ్డు పూర్తి కాకపోవడంతో కట్టపైన కంకర తేలి నడిచే వారికి ఇబ్బందిగా ఉండేది. సంబంధిత శాఖ అధికారులు ఇతర పనులు పట్టించుకోకపోవడంతో మోడల్ చెరువు కట్టకు ఇరువైపులా దట్టంగా చెట్లు పెరిగాయి. వర్షం పడితే ఆ చెట్ల నుండి పెద్ద పెద్ద పాములు మామిండ్లవాడ పరిసర ప్రాంతాల ఇళ్లలోకి వచ్చేవి. మోడల్ చెరువు కట్ట ఇరువైపులా దట్టమైన చెట్లు పెరగడంతో అసాంఘిక కార్యకలాపాలు జరిగేవి. మామిండ్లవాడకు చెందిన ప్రజలు అనేకసార్లు పోలీసులకు, ఇతర అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎవరు పెద్దగా స్పందించలేదు. ఇంతే కాకుండా గంగనకుంటలో చెట్లు విపరీతంగా పెరగడంతో అందులో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయింది. గంగనకుంట పరిసర ప్రాంతాల ను కొంత మంది కబ్జాదారులు కబ్జా చేస్తూ అనధికారికంగా నిర్మాణాలు చేశారు. భారీ వర్షాల సమయంలో గంగనకుంటలో కానీ మోడల్ చెరువులో కానీ నీటి నిలువ సామర్థ్యం తక్కువగా ఉండేది. నీరంతా వృధాగా పోయేది. ఈ రెండిటి విషయంలో ప్రజలు అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేసేవారు. కాగా ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 3 లక్షల రూపాయలు కేటాయించడంతో సుందరీకరణ పనులు కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో వేగం పుంజుకున్నాయి. మంగళవారం మోడల్ చెరువు కట్టపై జరుగుతున్న సుందరీకరణ పను లను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ సుధాకర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, సిబ్బంది వినయ్ పరిశీలించారు. సుందరీకరణ పనులు మొదలు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్నేహిత కార్యక్రమం విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది

## - డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

**సూర్య, జమ్మికుంట**




జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత పేజ్ 2 ను జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని,అన్నారు విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని,మంచి స్పర్శ చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మంచి స్నేహితులను కలిగి ఉండాలని,సూచించారు ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని చెప్పారు.ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల భద్రత అంటే కేవలం పోలీస్,ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం,సమాజం విద్యావ్యవస్థ,సమానంగా బాధ్యత వహించాలని కోరారు,ఎవరైనా బాలికలను వేధించిన,అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, వైద్యాధికారి డాక్టర్ వరుణ,మండల విద్యాధికారి హేమలత,సిడిపిఓ సుగుణ,స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి అపూర్వ, మహిళా కానిస్టేబుల్ సోనీ,ఏఎన్ఎం రమాదేవి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ పొందుటకు విద్యార్థుల రిజిస్ట్రేషన్లు పెంచాలి

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



2025-26 విద్యా సంవత్సరానికి గాను అర్హత గల షెడ్యూల్డ్ కులాల బాల బాలికలకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు పొందుటకు ఆన్ లైన్‌లో విద్యార్థుల రిజిస్ట్రేషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 నుండి 8 వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు, 9 నుండి 10 వ తరగతి చదివే ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అర్హులన్నారు. వీరు tgepass.cgg.gov.in అనే వెబ్ సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. గత సంవత్సరం బ్యాంకు ఖాత ఇన్ ఆపరేటివ్ ఉన్న విద్యార్థులు పోస్ట్ ఆఫీస్‌లో అకౌంట్ తీసేలా చూడాలన్నారు. స్కాలర్ షిప్‌ల రిజిస్ట్రేషన్‌లో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపెందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి రాము, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాం కుమార్, పోస్ట్ ఆఫీస్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్‌లు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశ్యంతో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు వోరేం రాజ్ కుమార్, లొకిని రాజయ్య, దాసరపు రమేష్, మోటం శ్రీనివాస్, సిసి ఆనంద్, తిరుపతి, పద్మ, శ్యామ్, సిఏలు కదర్ల రాధ, గట్ల పద్మ, కదర్ల స్వప్న, ఓబిలు నీల పద్మ, ఒరేం సంధ్య, వేణు, లావణ్య, గ్రామ మహిళా సంఘం సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో దుర్గం శివకుమార్ నేత మొక్కులు

**సూర్య, కరీంనగర్**



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సందర్భంగా అభిమాని దుర్గం శివకుమార్ నేత ఈ రోజు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో తలనీలాలు సమర్పించి, 1116 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం అభిమానిగా శివకుమార్ నేత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు

**సూర్య, కరీంనగర్**

తేది 03.12.2025 రోజున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము సందర్భముగా తేది 27.11.2025 రోజున డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం, కరీంనగర్ నందు జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు ఉదయంగం.ల 9.00 నుండి సాయంత్రము గం.ల 5.00 వరకు ఈ దిగువ కేటగిరిలలో నిర్వహించబడును అని మహిళా, శిశు, దివ్యాంగులు,వయోవృద్ధుల జిల్లా సంక్షేమ అధికారి యం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు.పోటీల్లో భాగంగా అంధులకు...షాట్ పుట్, పరుగు పందెం, చెస్,బధిరులకు...షాట్ పుట్, జావలిన్-త్రో, పరుగు పందెం,శారీరక దివ్యాంగులకు...షాట్ పుట్, జావలిన్-త్రో, క్యారం,మానసిక దివ్యాంగులకు...షాట్ పుట్, పరుగు పందెం నిర్వహించబడును.పై ఆటల పోటీలో పాల్గొనే దివ్యాంగులు పుట్టిన తేది నిర్ధారణ కోరకై సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు తీసుకొని రాగలరు.కావున జిల్లాలోని దివ్యాంగులు (శారీరక, అంధ, బధిర), వారి కొరకు పని చేసే స్వచ్ఛంద సంస్థలు, దివ్యాంగుల సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి వేడుకలను విజయవంతం చేయలని కోరారు.

# సిఎస్‌సి హెల్త్ టెస్టులు రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మికుల జేఏసీ ధర్నా

**సూర్య, కరీంనగర్**




భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాకలెక్టరేట్ ముందు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.జేఏసీ నాయకులు పిట్టల సమ్మయ్య, ఎడ్ల రమేష్, ఆకుల మల్లేశం మాట్లాడుతూ సిఎస్‌సి హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని, జీవో 12 ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు నిధులైన రూ.346 కోట్లను ప్రైవేట్ భీమా కంపెనీలకు బదిలీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని, సహజ మరణానికి ?5 లక్షలు, 60 ఏళ్లు పైబడిన వారికి నెలకు రూ.5,000 పెన్షన్ ఇవ్వాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.డిసెంబర్ 5న "చలో హైదరాబాద్ - కమిషనరేట్ ముట్టడి" కార్యక్రమానికి కార్మికులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ధర్నాలో గందెకొరయ్య, కటికరెడ్డి, బుచ్చన్న యాదవ్, రేగుల కుమార్, పిట్టల శ్రీనివాస్, కన్నం సదానందం, గోదారి లక్ష్మణ్, పుట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడుకి కాంగ్రెస్ నేతల ఘన సన్మానం

**సూర్య, కరీంనగర్ టౌన్**

సిటీ కాంగ్రెస్ కమిటీకి నూతన అధ్యక్షుడిగా నియమితులైన వైద్యుల అంజనీ కుమార్‌ని కొత్తపల్లి కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనుకరెడ్డి, మాజీ కౌన్సిలర్ గున్నాల రమేష్, ఎస్సీ సేల్ అధ్యక్షుడు దుబ్బాసి కుమార్, యాస్వాడ రాజ్‌కుమార్, పొన్నం భూమా గౌడ్, బూస వీరురావు, రాపర్తి రాజు, జేరిపోతుల వాసు, డీలర్ రాజేశం, పొన్నం శ్రీనివాస్, ఇనిగంటి స్వామి, చంద్రపలుకల ప్రవీణ్, రజక సంఘం అధ్యక్షుడు జె. కుమార్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికల దశల వివరాలు




సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

### గ్రామ పంచాయతీ ఎన్నికలు
### తొలి విడత

నామినేషన్ల స్వీకరణ: నవంబర్ 27
స్వీకరణకు చివరి తేదీ: నవంబర్ 29
పరిశీలన:నవంబర్ 30
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 03
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 11

### రెండో విడత

నామినేషన్ల స్వీకరణ- నవంబర్ 30
చివరి తేదీ: డిసెంబర్ 02
పరిశీలన:డిసెంబర్ 03
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 06
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 14

### మూడో విడత

నామినేషన్ల స్వీకరణ- డిసెంబర్ 03
చివరి తేదీ: డిసెంబర్ 05
పరిశీలన: డిసెంబర్ 06
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 09
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 17

### కరీంనగర్ జిల్లాలో ఎన్నికల షెడ్యూల్

గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ...

మొదటి విడతలో ఎన్నికలు జరిగే మండలాలు

గంగాధర, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, రామడుగు,చొప్పదండి,

రెండవ విడతలో ఎన్నికలు జరిగే మండలాలు

చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్ మానకొండూర్, శంకరపట్నం,

మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాలు

ఇల్లంతకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, వి సైదాపూర్,

### పెద్దపల్లి జిల్లాలో

గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ...

మొదటి విడతలో ఎన్నికలు జరిగే మండలాలు

కాల్వ శ్రీరాంపూర్, కమాన్పూర్, మంథని, రామగిరి, ముత్తారం..

రెండవ విడతలో

అంతర్గం,ధర్మారం, పాలకుర్తి,జూలపల్లి,

మూడవ విడతలో

ఎలిగేడు,ఓదెల,పెద్దపల్లి, సుల్తానాబాద్,

### జగిత్యాల జిల్లా

గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ...

మొదటి విడతలో ఎన్నికలు జరిగే మండలాలు

మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్,

రెండవ విడతలో

జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, బీర్పూర్, రాయికల్, సారంగాపూర్, కొడిమ్యాల, మల్యాల,

మూడవ విడతలో

బుగ్గారం, ధర్మపురి, ఎండపల్లి, పెగడపల్లి, వెల్గటూరు, గొల్లపల్లి

### రాజన్న సిరిసిల్ల జిల్లా

గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ...

మొదటి విడతలో ఎన్నికలు జరిగే మండలాలు

రుద్రంగి, వేములవాడ రూరల్,వేములవాడ అర్బన్, కొనరావుపేట చందుర్తి

రెండవ విడతలో

బోయినపల్లి,తంగళ్ళపల్లి,ఇల్లంతకుంట,

మూడవ విడతలో

గంభీరావుపేట,ముస్తాబాద్, వీర్నపల్లి,ఎల్లారెడ్డిపేట

## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

- నాలుగు నెలల్లో 3,000 ఎకరాల్లో లక్ష్యం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వన్‌టైమ్ ఇన్వెస్ట్‌మెంట్ పంటగా రైతులకు 30 ఏళ్ల పాటు దిగుబడి ఇస్తుందని, అత్యధిక లాభాలు గడించవచ్చని తెలిపారు.కలెక్టరేట్‌లో ప్రాథమిక సహకార సంఘాల అధ్యక్షులు, పాలక వర్గాలు, కార్యదర్శులతో నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో మాట్లాడుతూ,జిల్లాలో నాలుగు నెలల్లో 3,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు ప్రారంభం కావాలి అని సూచించారు. ప్రతి సంఘం తమ పరిధిలో రైతులకు అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన టారె ్గట్‌ను తప్పనిసరిగా చేరుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామాను జాచార్యులు, వ్యవసాయ,ఉద్యానవన అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేరళ సరిహద్దుకు చేరుకున్న కరీంనగర్ అయ్యప్ప భక్తుల పాదయాత్ర

సూర్య కరీంనగర్

కరీంనగర్ నుండి గురుస్వామి గడప నాగరాజు నాయకత్వంలో బయలు దేరిన మహా పాదయాత్ర నేడు తమిళనాడు సరిహద్దు ముగించి కేరళ బార్డర్‌లోకి ప్రవేశించింది. ఇళయరాజా విశ్రాంతి భవనంలోని గణేశ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం గురుస్వామి గడప నాగరాజుతో కలిసి డి. సంపత్ గురు స్వామి ఇరుముడి కట్టుకొని శబరి మల అయ్యప్ప స్వామి సన్నిధికి పయనం ప్రారంభిం చారు.



## సుడా ఛైర్మన్‌ను కలిసిన కర్ర రాజశేఖర్, అంజన్ కుమార్

సూర్య కరీంనగర్





ఇటీవల అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో విజయం సాధించి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కర్ర రాజశేఖర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడుగా నియామకం అయిన వైద్యుల అంజన్ కుమార్ మంగళవారం సుడా ఛైర్మన్‌ను కలువడం జరిగింది.ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

## జాతీయ స్థాయి మ్యూజిక్ పోటీలలో సత్తా చాటిన పారమిత విద్యార్థులు

సూర్య కరీంనగర్




ఈ నెల 20వ తేదీన మహారాష్ట్ర శంభాజీనగర్‌లోని స్టెప్పింగ్ స్టోన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఫాజిల్ అబ్బాస్ ఫెస్టివల్ 2025-26 జాతీయ స్థాయిపోటీలలో స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన రాక్ బ్యాండ్ బృందం క్లాష్ ఆఫ్ కోర్డ్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభని కనబరిచి జాతీయస్థాయిలో రెండవ బహుమతి గెల్చుకున్నారని డైరెక్టర్ హన్మంత రావు తెలిపారు. ఈ పోటీలలో 7వ తరగతికి చెందిన శ్రేయాన్స్ కార్తికేయ, కె.చరణ్, 8వ తరగతికి చెందిన సోనాక్షి, 9వ తరగతికి చెందిన యస్.శ్రీ సాన్విక, కె.శ్రీ వికాస్,కె.వైష్ణవి,కె.తనీష్,బి.శాశ్వితలు క్లాష్ ఆఫ్ కోర్డ్స్ బృంద విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవ బహుమతి పొందారు.ఈ సందర్భంగా జాతీయస్థాయిలో బహుమతి పొందిన విద్యార్థులను, సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్‌లను పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు,రష్మిత,రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు

- మహిళా సంఘ సభ్యులకు కోటి ఇరవై ఆరు లక్షల చెక్కు అందజేసిన సుడా ఛైర్మన్, అడిషనల్ కలెక్టర్

సూర్య కరీంనగర్




మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఏంపిడివో కార్యాలయంలో కరీం నగర్ నియోజక వర్గంలోని మహిళా సంఘ సభ్యులకు మంజూరైన వడ్డీలేని ఋణం ఒక కోటి ఇరువై ఆరు లక్షల చెక్కును సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని వడ్డీలేని ఋణాలు మంజూరు చేసి ఆదుకుంటుందని ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని, మహిళా సంఘాల తరపున ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం జరుగుతుందని ఈ విధంగా అనేక రకాలుగా మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీలో కరీంనగర్ జిల్లాను రాష్ట్రంలోనే ముందుండేలా కృషి చేస్తున్నామని ఈ రుణాలు సక్రమంగా వినియోగించి మహిళలు ఆర్థికంగా ఎదిగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో మహేశ్వర్, డిపిఎం తిరుపతి,ఎంపిడివో సంజీవ రావు,ఏపిఎంలు,సిసిలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డిని పరామర్శించిన కేంద్ర మంత్రి

సూర్య తిమ్మాపూర్



బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి అత్తమ్మ అయినటువంటి గవ్వ మణెమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా మంగళవారం మహాత్మా నగర్‌కు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ భాధిత కుటుంబ సభ్యులను, ఇనుకొండ అశోక్ రెడ్డిని పరామర్శించి, మణెమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాలులర్పించారు.మృతికి కారణమైన వివరాలు తెలుసుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,మాజీ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, స్థానిక బీజేపీ కార్యకర్తలు కూనమళ్ళ ప్రేమ్ చంద్, శివారెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ఉద్దేశం**

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య పెగడపల్లి**

నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వికలాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద వడ్డీలేని ఋణాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం 3.50 లక్షల మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని ఋణాలు విడుదల చేశామని అన్నారు. జిల్లాలో 2025-26 వ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 11,825 స్వయం సహాయక సంఘాలకు రూ.10.69 కోట్లు వడ్డీ లేని ఋణాలు విడుదల అయ్యాయని తెలిపారు. ఇందిరా గాంధీ జయంతి సంధర్భంగా మహిళలకు అందిస్తున్న చీరల రంగులు బాగున్నాయని మహిళా సోదరీమణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న అర్హులైన లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 10853 ఇండ్లు మంజూరు అయ్యాయని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహ ప్రవేశ కార్యక్రమాలకు మమ్మల్ని





ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, 500 కే సిలిండర్, మహిళలకు ఉచితం బస్సు ప్రయాణాలు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇలాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల మద్దతుతో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మహిళలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్డీ లేని రుణాల పంపిణీ గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కును అందించారు. ఈ కార్యక్రమలో ఆర్డీవో మధు సుధన్, డీఆర్డీవో రఘువరన్ , తహసిల్దార్ ఆనంద్ కుమార్ ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఏపీఎం రవివర్మ, ఆర్ ఐ శ్రీనివాస్ నాయకులు ఓరగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, సింగ సాని స్వామి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చిచ్చు పెట్టిన చీరల పంపిణీ

**- అధికారిక కార్యక్రమాన్ని ఆమడ దూరంలో**

**- స్పష్టతలేని వివోఎ పోస్ట్.**

**- పంపిణీ చేసింది ఎవరు..?**

**సూర్య మల్లాపూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన సాగుతోందన్న ప్రజల ఆకాంక్ష నీరుగారుతుందా అన్నట్లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మండలంలోని రేగుంట గ్రామంలో చిచ్చు రాజుకునేలా చేసింది. వివరాల్లోకి వెళితే ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ నేరుగా ఇంటింటికి వెళ్లి, లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలకు అందజేసి వివరాలు ఆన్లైన్ చేయాల్సి వుండగా గ్రామపంచాయతి కార్యాలయంలో కాకుండా, నేరుగా ఇంటింటికి వెళ్లి మహిళలకు ఇవ్వకుండా గ్రామంలోని ఓ షెల్టర్ లో చీరల పంపిణీ చేయడం విమర్శలకు దారితీసింది. దింతో ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి చేసారు. కాగా చీరల పంపిణీ పై గ్రామ స్థాయి అధికారులకు సైతం ముందస్తు సమాచారం లేకపోవడం గమనార్హం. ఘటనపై స్పందించిన ఎంపిడివొ శ్రీకాంత్, ఏఎంసి చైర్మన్ పుష్పలత గ్రామపంచాయతి కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులతో మాట్లాడినప్పిటికి స్పష్టత లేకపోయింది ఇంత జరుగుతున్నా ఐకెపి అధికారులు ఘటన స్థలానికి రాకపోవడంతో ఎంపిడివొ, ఏఎంసి చైర్మన్ వెనుదిరిగారు. ఈ విషయమై ఇంచార్జ్ ఏపిఎం ని వివరణ కోరగా పంపిణీ అడ్డుకున్నామని రేగుంటలో నూతన వివొఎ నియామకం పై స్పష్టత లేదని ప్రస్తుతానికి రేగుంటలో వివొఎ లేరని స్పష్టం చేశారు. ఇంతకీ గ్రామంలో చీరల పంపిణీ చేసింది ఎవరు..? గ్రామపంచాయతి కార్యాలయానికి ఆమడ దూరంలో కార్యక్రమం నిర్వహించడానికి గల కారణం ఏంటి..? అనేక ప్రశ్నలకు తావిచ్చినట్లైంది. దీనిపై అధికార పార్టి అధిష్టానం, సంబంధిత అధికారులు ఏవిదంగా స్పందిస్తారో చూడాలి.

# రాజన్న ఖజానాలోకి 'రైతు సొత్తు'

**- ఆలయ ఖాతాకు లింకైన రైతు ఆధార్ కార్డు**

**- సాగు డబ్బులు చేతికి దక్కక లబోదిబోమన్న రైతు**

**- డబ్బులు ఇప్పించాలని అధికారులకు రైతు విజ్ఞప్తి**

**సూర్య, వేములవాడ:1**

విధి వల్ల కలిగిన దురదృష్టమో, లేదా బ్యాంక్ అధికారుల వైఫల్యమో, లేక సాంకేతిక లోపమో తెలియదు కానీ ఓ రైతుకు మాత్రం సాగు సొత్తు చేతికి రాకుండా పోయింది. వివరాల్లోకి వెళితే, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన ఏదుల సత్తమ్మకు సంబంధించిన ఆధార్ కార్డు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం అయింది. దీంతో ఆమెకు వచ్చిన డబ్బులన్ని కూడా రాజన్న ఆలయ అకౌంట్ లో జమ అవుతున్నాయి. బ్యాంకు అధికారులు కేవైసీ చేసినప్పుడు జరిగిన పొరపాటో లేక సాంకేతికంగా ఎదురైన సమస్యనొ తెలియదు కానీ సత్తమ్మ డబ్బులు మాత్రం ఆమె బ్యాంకు ఖాతాలో జమ కావడం లేదు. ఇటీవల సత్తమ్మ పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రంలో విక్రయించగా రూ. 1.14 లక్షల డబ్బులు వస్తాయని అధికారులు తెలిపారు. అయితే రైతు బ్యాంకు ఖాతాలో జమ చేసే విధానం అమలు చేస్తుండడంతో సీసీఐ కొనుగోలు కేంద్రంలో విక్రయించినట్టుగా రశీదు తీసుకుని సత్తమ్మ వెళ్లిపోయారు. అయితే తాము విక్రయించిన పత్తికి సంబంధించిన డబ్బులు అకౌంట్ లో జమ కాకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆరా తీశారు. సత్తమ్మ ఆధార్ కార్డుతో అనుసంధానం అయి ఉన్న అకౌంట్ వివరాలను సేకరించగా, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అకౌంట్ నంబర్ అని గుర్తించారు. అయితే గత కొంతకాలంగా సత్తమ్మకు సంబంధించిన వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు కూడా రాజన్న ఆలయ అకౌంట్ లోనే జమ అవుతున్నాయని గుర్తించడం గమనార్హం. ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని ఆలయ ఈఓ రమాదేవిని అభ్యర్థించగా బ్యాంకు అధికారులను కలవాలని సూచించారు. తమకు జరిగిన అన్యాయాన్ని సవరించి, తమకు రావల్సిన డబ్బులు తమకు అకౌంట్ లో జమ అయ్యేలా చొరవ తీసుకోవాలని సత్తమ్మ కుటుంబ సభ్యులు సీసీఐ అధికారులను కూడా కోరారు. కష్టపడి పండించిన పత్తి విక్రయించగా వచ్చిన డబ్బులు రాజన్న ఆలయ అకౌంట్ లో జమ కావడంతో, సాగు చేసేందుకు వెచ్చించిన ఖర్చులు చేతికి రాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయం కోసం అప్పులు చేయగా, పత్తి అమ్మినప్పటికీ డబ్బులు ఎందుకు చెల్లించడం లేదని, అప్పు ఇచ్చిన వారు ప్రశ్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ శాఖ, సీసీఐ, బ్యాంకు అధికారులు చొరవ తీసుకుని తమ డబ్బులు తమకు ఇప్పించాలని సత్తమ్మ వేడుకుంది.




# అవగాహన, నిబంధనల పాటింపుతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

**- ప్రమాద రహిత జిల్లాగా కరీంనగర్‌ను తీర్చిదిద్దాలి - కలెక్టర్ పమేలా సత్పతి**

**- నివారణకు పోలీసు శాఖ తరపున బహుముఖ వ్యూహం**

**- 'డిఫెన్సివ్ డ్రైవింగ్' ప్రమాద నివారణకు తారకమంత్రం**

**- బ్లాక్ స్పాట్ల గుర్తింపు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: - సీపీ గౌష్ ఆలం.**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, కేవలం అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన 'జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ' సమావేశంలో పోలీస్ కమీషనర్ (సీపీ) గౌష్ ఆలం, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీస్, మున్సిపల్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, ఆర్టీసీ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను వివరించారు. ఆయా చోట్ల అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ఇందుకు అవసరమైన అనుమతులు, సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ?కరీంనగర్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు కూడా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. ?పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ తరపున 'బహుముఖ వ్యూహం' అమలు చేస్తున్నామని తెలిపారు. ?కరీంనగర్ నుంచి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి వెళ్లే మార్గాల్లో ప్రమాదాల తీవ్రత ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ?అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యమే ప్రమాదాలకు ముఖ్య కారణాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' (%ూతీతీఱఙవ ూశ్రీఱఙవ%) కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రమాదాల నివారణకు 'డిఫెన్సివ్ డ్రైవింగ్' (పరిసరాలను గమనిస్తూ నడపడం) తారకమంత్రం వంటిదని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి వేగంతో వెళ్తే 'స్పీడ్ గన్' ద్వారా గుర్తించి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ?నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేసేలా చూడాలని, పార్కింగ్ నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో



మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఏసీపీలు విజయ కుమార్, వెంకటస్వామి, శ్రీనివాస్, యాదగిరి స్వామి, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శిశు మరణాల రేటు తగ్గించాలి

### - జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలో శిశు మరణాల రేటు వెయ్యి సజీవ జననాలకు 24గా ఉందని దీనిని 10 లోపు తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు. మంగళవారం జిల్లాలోని ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు స్థానిక గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో మాతా శిశు సంరక్షణ, నవజాత శిశువుల సంరక్షణపై సంకల్ప్ శిక్షణ కార్యక్రమం లో భాగంగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , జనరల్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ ఎంజీ కృష్ణమూర్తి, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి డాక్టర్ అరుణ కుమారి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృ సంరక్షణ చర్యల్లో భాగంగా స్త్రీలకు కౌమార దశ నుండి వారి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా వారి వైవాహిక జీవితం అలాగే గర్భ



ధారణ సమయంలో, ప్రసూతి సమయంలో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రజలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు విస్తృతమైన అవగాహన ద్వారా వారి యొక్క ఆరోగ్యం పట్ల తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల మెలకువలు నేర్పించాలని సూచించారు. గర్భధారణ జరిగిన 12 వారాలలోపు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసి దనుర్వాతాన్ని రాకుండా నెల విరామంతో టెటనస్ డిఫ్తీరియా వన్ అండ్ టూ డోసులు ఇప్పించాలని తెలిపారు. రక్తహీనతను నివారించడానికి ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ మాత్రలను ఇప్పించాలని, ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని,క్రమం తప్పకుండా వైద్యాధికారులచే నిశితంగా పరీక్షింప చేయాలని సూచించారు. బర్త్ ప్లా న్ ముందుగా ప్రిపేర్ చేసుకున్నట్లుగా అన్ని సదుపాయాలు ఉన్న మాతా శిశు సంరక్షణ లాంటి కేంద్రాల్లోనే డెలివరీ అయ్యేవిధంగా తోడ్పాటు అందించాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి శిక్షణ అందించారు. డెలివరీ అయిన తర్వాత నవజాత శిశువుల సంరక్షణ గురించి , తల్లి బిడ్డకు పాలు పట్టే విధానాల గురించి, కంగారు పిల్లలను సంరక్షించే విధానం గురించి (తల్లి శరీరానికి బిడ్డ శరీరం అతుక్కొని ఉండే విధంగా) విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ ,మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి , డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ స్వరూప గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి కిరణ్, ఎన్ హెచ్ ఎం డిపిఓ రవీందర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి

**- ఆర్డీవో రమేష్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



సమాజంలో సగానికి పైగా ఉన్న మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని హుజురాబాద్ ఆర్డీవో ఎన్.రమేష్ బాబు అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా సంఘాల సభ్యురాళ్లకు చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లకు చీరలను అందిస్తుందని, అలాగే వారి అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలను అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు తీసుకున్న మహిళలు వారి కుటుంబాన్ని కోసం వాటిని ఖర్చు చేయాలని అన్నారు. కుటుంబాలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 3,952 లబ్ధిదారులకు 3 కోట్ల 83 లక్షల వడ్డీలేని రుణాల చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్, ఎంపీడీవో తూర్పాటి సునీత, డిఆర్డీఏ ఏపీఎం జ్యోతి, పద్మావతి, కరుణాకర్, శ్రీనివాస్, మండల సమాఖ్య కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, ఇల్లందకుంట**

మండలంలోని ఇల్లందకుంట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులునిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ కార్యక్రమంలో పాల్గొని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నదని అన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ సకాలంలో జరుగు



తుందని అన్నారు.మహిళలకు అవసరమైన వడ్డీ లేని ఋణాలు, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లభించే పెట్రోల్ బంకులు, విద్యా సహాయం, ఆరోగ్య బీమా, మహిళా శక్తి కాంటీన్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణ సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేనివని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు ఉపయోగకరంగా, ప్రతి మహిళ సగౌరవంగా ధరించగల నాణ్యతతో ఉన్నాయని అన్నారు. "మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రామాణిక ధ్యేయమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి, సంక్షేమం కొనసాగించాలని" మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏటీఎం రాచపల్లి స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గోలి కిరణ్, మీస రాజయ్య, మంకు ఐలయ్య, భోగం పృథ్వి, గుండారపు సాయి, గంగారపు మహేష్, పైడిపల్లి దేవేందర్, మార పెల్లి వంశీ, మారపెల్లి సదయ్య, జాక్కు కుమార్, రేణికుంట్ల రవీందర్, కారోబార్ కొత్తూరు కుమార్, వీవోఏలు ఏ కవిత, పి శారద, ఆర్ రజిత, ఆర్ రాధిక, సీసీలు మొగిలి, జనార్దన్, శ్రీనివాస్, వీవోఏబిలు షహనాజ్, భవాని, హరిప్రియ, జ్యోతి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను సన్మానించిన మామిండ్లవాడ వాసులు

**సూర్య, హుజురాబాద్**



ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మోడల్ చెరువును సుందరీకరణ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్యను మంగళవారం మామిండ్లవాడకు చెందిన ప్రజలు, పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిండ్లవాడ చివరన ఉన్న మోడల్ చెరువు కట్టపై దట్టంగా చెట్లు పెరగడంతో వాటి నుండి పాములు ఇండ్లలోకి వచ్చేవని అన్నారు. గుబురుగా చెట్లు ఉండడంతో చాలా అసాంఘిక కార్యక్రమాలు జరిగేవని అన్నారు. మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని మోడల్ చెరువును సుందరీకరణ చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎండి. ఖాలీద్ హుస్సేన్, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ తదితరులు ఉన్నారు.

# గల్ఫ్ బాట పట్టిన కొండాపూర్ వాసి మృతి

**సూర్య, ఎండపల్లి**



బతుకు దెరువు కోసం పొట్ట చేత పట్టుకుని గల్ఫ్ బాట పట్టిన కొండాపూర్ వాసి విగత జీవిగా మారాడు. వివరాల్లోకి వెళితే ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల కిష్టయ్య(37) ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టారు. ఖతర్ దేశంలో కార్మికులుగా పనిచేస్తున్న కిష్టయ్య విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు కాగా కిష్టయ్య మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. భౌతిక కాయాన్ని స్వదేశం తీసుకురావడానికి ప్రభుత్వం సహకరించాలని గల్ఫ్ పాలసీని కుటుంబానికి అందించాలని గ్రామస్థులు కోరారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**- ప్రధాన మంత్రికి పోస్టు ద్వారా మెమోరాండం**

**సూర్య, కరీంనగర్**



2010 కన్నా ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కమిటీలు 25న ప్రధాన మంత్రికి వినతి పత్రాలు ఇ మెయిల్/ పోస్ట్ ద్వారా పంపించామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,ప్రధాన కార్యదర్శి జావేద్‌లు తెలిపారు. నెలాఖరు లోగా రాష్ట్రంలోని లోక్ సభ,రాజ్యసభ సభ్యులను కలిసి వినతిపత్రాలు అందజేస్తామన్నారు.సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్షకోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని,సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్సీటీఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23 కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ రాయాలనే ఆలోచన చేయలేదని,డిఎస్సీ పరీక్ష రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమన్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని,అందుకు పార్లమెంటు సభ్యులు అందరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**- కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి**

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పోలీసులు మంగళవారం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని లారీ అసోసియేషన్ చౌరస్తా వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే దుర్శేడ్ గ్రామానికి చెందిన మోటం రాజు అనునతడు తన యజమాని అయినా అలకుంట్ల వెంకట నర్సు ఆదేశాల మేరకు, రాంనగర్‌కు చెందిన బుదుగు రాజు అనువారు ఎటువంటి అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్ల నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని లారీ అసోసియేషన్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది, ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడమైనది అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# అధికారుల ఆందోళనలకు ఎన్నికల కోడ్ అడ్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి అధికారుల పోరాటానికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా డిసెంబర్-17వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలు చేస్తున్నారు. దీంతో పి.ఆర్.పి, ఇతర సమస్యలపై పోరాటం చేస్తున్న అధికారుల పోరాటానికి బ్రేక్ పడింది. అదే విధంగా పి.ఆర్.పి పై సోమవారం రాత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను సిఎండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, అధికారుల సంఘం నాయకులు కలిపించారు.

# అసిఫ్ నగర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య, కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలను స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దుర్గం అంజయ్య గౌడ్ పాల్గొని చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళలపై అపారమైన గౌరవం ఉందని పేర్కొన్నారు. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గాను కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారి నుండి భవిష్యత్ తరాలను కాపాడుదాం

## - డీఎస్పీ రఘు చందర్

**సూర్య జగిత్యాల**

మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యతగా స్వీకరించి భవిష్యత్ తరాలను డ్రగ్స్ మహమ్మారి నుండి కాపాడాలని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అన్నారు. మంగళవారం గొల్లపల్లి మండలం మల్లన్నపేటలో ప్రారంభమైన జాతర ఉత్సవంలో జగిత్యాల జిల్లా పోలీసులు సమగ్ర భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. నెలరోజుల పాటు జరిగే జాతర ప్రాంతానికి భారీగా చేరుకునే భక్తులలో మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, రవాణాపై అవగాహన పెంచడానికి, జిల్లా పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకుగాను,



జాతర ప్రాంతానికి చేరుకునే ఆటో రిక్షాలపై "మాదక ద్రవ్యాల నిర్మూలనుమనందరి బాధ్యత" అనే సందేశంతో ప్రత్యేక ప్రచార పోస్టర్లు అంటించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత జిల్లాగా జగిత్యాలను మార్చాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆలోచన మేరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. జిల్లాలో నిషేధిత మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి పౌరుడు సహకరించాలని, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి, మల్యాల సీ.ఐలు రాంనర్సింహరెడ్డి, రవి, ఎస్సైలు కృష్ణసాగర్ రెడ్డి, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## లాంగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### - డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయని డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. వారు మంగళవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)లాంగ్ వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించారు. తదుపరి వారు గనిలోనికి వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను, నూతన ప్యానల్ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి, లాంగ్ వాల్ నుండి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వారితో పాటు రామగుండం రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్, ఆర్ అండ్ డి విభాగం జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణ, రెస్క్యూ జనరల్ మేనేజర్ కాంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, సర్వే అధికారి హన్మండ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరి కొయ్యకాలను కాల్చవద్దు

**సూర్య, సెంటినరీ కాలనీ**



వరిలో కొయ్యకాలను కాల్చవద్దని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. వరిలో కొయ్యకాలను భూమిలో కలిసేటి దున్నడం ద్వారా భూమిలో సేంద్రియ కర్బనం మరియు నత్రజని, భాస్వరం మోతాదు పెరుగుతుందని తెలిపారు. వరిలో కొయ్యకాలను కాల్చడం ద్వారా పర్యావరణ ఉష్ణోగ్రత పెరగడమే కాకుండా పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. వరిలో కొయ్య కాళ్లకు నీరు ఇచ్చి ఒక బస్తా సింగిల్ సూపర్ ఫాస్పేట్ వేసి 15 రోజులు ఉంచి తర్వాత దమ్ము చేయడం ద్వారా మురుగి, నేల యొక్క సేంద్రియ కర్బనం పెరిగి తద్వారా ఖర్చు తగ్గడమే కాకుండా అధిక దిగుబడి సాధించవచ్చునని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏఐఎఫ్ టియు న్యూ నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



కార్మికుల హక్కులను కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడానికి నిరసిస్తూ సిరిసిల్లలో ఏ ఐ ఎఫ్ టియు నిరసన చేపట్టారు. ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తలకాయలేని కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను ఒకటి చేసి నాలుగు కోడ్లుగా విభజించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ అనసూర్య గుజ్జె దేవదాస్ వేముల రాజేష్ బొల్లవత్తిని ఎల్లయ్య చేరాల బాలరాజు ఉద్దాల చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## 83 రోజుల శుభముహూర్తాలకు విరామం

### - శుక్ర మూఢం పై అర్చకుల వివరణ

**సూర్య, శంకరపట్నం**

శుక్ర మౌఢ్యమి (మూఢం) ప్రారంభమవడంతో వచ్చే 83 రోజుల పాటు శుభకార్యాలు లేవని మొలంగూర్ గ్రామానికి చెందిన శివప్రసాద్ అర్చకులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 17 వరకు శుక్ర మూఢ ప్రభావం కొనసాగుతుందని అన్నారు. శుభకార్యాలకు అధిపతులుగా భావించే గురు, శుక్ర గ్రహాలు ఈ మూఢకాలంలో సూర్యునికి సమీపంగా రావడం వల్ల శక్తి కోల్పోతాయని, అందుకే వివాహాలు, గృహప్రవేశాలు, ఎంగేజ్ మెంట్స్, బోర్లు తవ్వించడం, పుట్టు వెంట్రుకలు తీయడం వంటి శుభకార్యాలు నిర్వహించరాదని వివరించారు. అయితే నిత్యపూజలు, సీమంతం వంటి సంప్రదాయ కార్యక్రమాలకు ఈ దోషం వర్తించదని తెలిపారు. ఈ సూచనలను శంకరపట్నం ప్రజలు, ఫంక్షన్ హాల్ యజమానులు, టెంటు నిర్వాహకులు, వర్కర్లు పాటించాలని అర్చకులు విజ్ఞప్తి చేశారు.

## జన రక్షణలో పోలీసులు అప్రమత్తం

### - ఖాకీ సేవలను కవిత్వంగా వ్యక్తం చేసిన ఎస్ఐ శేఖర్ రెడ్డి

**సూర్య, శంకరపట్నం**



కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి పోలీసు సేవలు, వారి నిత్య జీవితం, బాధ్యతల పై భావోద్వేగంగా రచించిన 'ఖాకీ కవితలు' ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆకట్టుకుంటున్నాయి. ప్రజల రక్షణ కోసం రాత్రింబవళ్లు, అహర్నిశలు శ్రమించే పోలీసులు ఎదుర్కొనే పరిస్థితులను ఆయన ఈ కవిత్వం ద్వారా చిత్రించారు. సాధారణ డ్యూటీగా కనిపించే పనుల్లోనూ ప్రజల కోసం చేసే అప్రమత్తత, సేవాభావమే ప్రధానమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలు, రోడ్డు ఘటనల్లో గాయపడిన వారి రక్తం తమకు మురికే కాదు, మానవత్వ బంధమని శేఖర్ రెడ్డి కవితలో వ్యక్తం చేశారు. నేర దాడులు, కుటుంబ విషాదాల్లో ప్రజల కన్నీళ్లు చూసినప్పుడల్లా పోలీసు హృదయం కూడా కలత చెందుతుందని ఆయన భావోద్వేగ పూర్వకంగా వివరించారు. ప్రజల పుట్టిన రోజులు, పండుగలు తమ కుటుంబాల కంటే ముఖ్యమైపోయే ఈ సేవ జీవితం సాధారణ జీవితం కాదని కవితలో ప్రతిఫలించారు. మాదక ద్రవ్యాల ముప్పు ఎదుర్కోవడం ఉద్యోగం కన్నా ధ్యేయమని శేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు. చీకటి సమయంలో ప్రజలకు పోలీసులే భరోసా, నిత్యం వారి రక్షణలో నిలిచే ఖాకీ సేవల్లేక సమాజం ముందుకు సాగలేదని ఆయన కవితలో పేర్కొన్నారు. సేవ, త్యాగం, బాధ్యతలను కవితా రూపంలో ప్రజలకు చేరువ చేసిన శేఖర్ రెడ్డి రచన ప్రస్తుతానికి విశేష ఆదరణ పొందుతోంది.

## రామగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన నూతన డీసీపీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి నూతన డీసీపీ బి. రామ్ రెడ్డి సందర్శించారు. శాంతి భద్రతా, నేరాల నియంత్రణ చర్యలు, ప్రజలతో పోలీసింగ్ పనితీరు, ప్రజా సేవల అమలు విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నూతనంగా నియమితులైన డీసీపీ బి. రామ్ రెడ్డి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. సబ్ డివిజన్ పరిధి స్టేషన్ ల వారీగా నేర గణాంకాలు, భద్రత చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సీఐ బి.రాజు, రామగిరి ఎస్సైలు టి.శ్రీనివాస్, పి.దివ్య ,సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను,భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు,జీవో నెంబరు 12ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ.10 లక్షలు,సహజ మరణానికి 2 లక్షలకు పెంచుతూ శాశ్వత,పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12ను సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ రంగం ప్రధాన కార్యదర్శి ఎగమాటీ ఎల్లారెడ్డి, అధ్యక్షులు గీస బిక్షపతి, ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్,కోల శ్రీనివాస్,సావనపల్లి ప్రభాకర్,రాజయ్య, తదితర మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి పెరుగుదల కోసం యంత్రాల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### - డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బదావత్ వెంకన్న జాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఉత్పత్తి పెరుగుదల కోసం యంత్రాల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్ అన్నారు. మందమర్రి ఏరియాను సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) %౬% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ విస్తృతంగా సందర్శించారు. ఏరియా జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం, జీఎం కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు, ఉత్పత్తి, ఉత్పాదక, భద్రత వంటి అంశాలపై చర్చించారు. సమీక్ష అనంతరం, మొదటగా శాంతి ఖని భూగర్భ గనిని సందర్శించారు. గనిలో జరుగుతున్న ప్యానెల్ ప్రోగ్రెస్, ఫేస్ అడ్వాన్స్‌మెంట్, సపోర్ట్ సిస్టమ్స్, వెంటిలేషన్, భద్రతా పరికరాల వినియోగం, మైన్ లే అవుట్, అండర్‌గ్రౌండ్ మెటీరియల్ మేనేజ్‌మెంట్ వంటి అన్ని ముఖ్య విభాగాలను పరిశీలించారు. గనిలో పనిచేస్తున్న కార్మికుల తో మాట్లాడి, వారి పనితీరును అభినందించి, కార్యకలాపాల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, ప్రమాద నివారణ చర్యలు, సాంకేతిక పద్ధతుల వినియోగంపై ముఖ్య సూచనలు అందించారు. తదుపరి కేకే ఓపెన్‌కాస్ట్ (కేకే ఓసీపీ) గనిని సందర్శించి ప్రాజెక్ట్ పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న రైల్వే సిహెచ్ పి పనులను పరిశీలించి, టెక్నికల్ డిజైన్, యంత్రాల వ్యవస్థాపన, రైల్వే లింక్ ప్రోగ్రెస్, భవిష్యత్ లోడ్ అవుట్ సామర్థ్యాలపై సంబంధిత అధికారులతో వివరంగా చర్చించారు. భవిష్యత్‌లో ఈ ఏరియాకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడేలా స్పష్టమైన మార్గదర్శకాలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన గోదారి చంద్రయ్య అనే రైతు ఎద్దు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మంగళవారంమృతి చెందింది.స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గోదారి చంద్రయ్య అనే సన్న కారు రైతు మొట్లపల్లి లో కౌలు రైతుగా జీవనం కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో పెద్ద వాగు సమీపంలో గల కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేసేందుకు వెళ్లిన ఎద్దు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలను వదిలింది.ఎద్దు మృతిని తెలుసుకున్న రైతు చంద్రయ్య సంఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించాడు.మృతి చెందిన ఎద్దు విలువ రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపాడు.ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.కాగా కంచె లేని ట్రాన్‌ఫార్మర్ వద్ద బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో గ్రామంలో గేదలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు.విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

**- ప్రజా సంక్షేమానికి పథకాల అమలు - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- వేములవాడ, సిరిసిల్లలో 8 కోట్ల 12 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్.**

**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు 8 కోట్ల 12 లక్షల రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.



**- ఇందిరమ్మ ఇండ్లకు 100 కోట్ల చెల్లింపులు**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కింద 200 యూనిట్ల అందిస్తుండగా, జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 20 లక్షల 59 వేల 816 బిల్లులు జారీ చేసి, రూ. 84 కోట్ల 80 లక్షల బిల్లులు మాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన రెండవ రోజు నుండే రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 3 కోట్ల 42 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేయగా 131 కోట్ల 83 లక్షల రూపాయలు మహిళలకు ఆదా అయిందని విప్ వెల్లడించారు. వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ. 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు మొదలు పెట్టామని, జిల్లాలో దాదాపు రూ. 700 కోట్లకు పైగా నిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు శంకుస్థాపన చేశారని వెల్లడించారు. మూలవాగు పై బ్రిడ్జి, ఆలయం నుంచి రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భీమేశ్వర ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయిస్తున్నామని విప్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మన్ రాములు నాయక్, తిరుపతి, రాజు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆర్జీ-3, ఏపిఏ డివిజన్ లలో అన్ని గనులపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేసి మెమోరాండం అందచేశారు. కేంద్రం అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్లను బేషరతుగా రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, కార్మిక సంఘాల పాత్ర లేని చట్టాల మార్పు, సవరణలను వ్యతిరేకిద్దామని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్జీ-3 ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి, టిబిజికెఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసి విద్యార్థుల పై ఎందుకింత నిర్లక్ష్యం

**సూర్య, మల్లాపూర్**

మండల కేంద్రంలోని బీసి హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందడం లేదని అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నరాన్న వార్తా కథనం పై అధికారులు స్పందించక పోవడం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. బీసి విద్యార్థుల హాస్టల్ పై పట్టనట్లు వ్యవహరించడం పై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయ పరిస్థితి నెలకొంటే తప్ప అధికారులు స్పందించరా అంటూ పలు విధాల ప్రశ్నలకు దారితీస్తోంది. ఈ విషయం పై అధికారులు స్పందించకపోతే పెద్దఎత్తున నిరసన చేపడతామని బీసి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షునిగా సత్యనారాయణ గౌడ్

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో రాయికల్ మండల శాఖ నూతన అధ్యక్షునిగా గుర్రం సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పుర్రె రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం నుంచి రావలసిన 5 డిఎలు,పి ఆర్ సి ని ప్రభుత్వం త్వరగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి చెరుకు మహేశ్వర్ శర్మ,భీమనాతి లక్ష్మయ్య లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బట్టు కిరణ్,వేముల మధు,కొండూరి రజినీకాంత్, జయ దేవ వర్మ,జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన చేసిన మంత్రి...

**సూర్య, గొల్లపల్లి:**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామం విద్యుత్ వైర్లు, విద్యుత్ స్తంభాల పనులకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. మంగళవారం రోజున ధర్మపురి నియోజకవర్గంలో 140 గ్రామాలు గాను 4.03 కోట్ల నిధులు మంజూరు కాగా మొదటగా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె ఎస్సీ కాలనీ లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. శ్రీరాములపల్లె, దట్నూర్,గొల్లపల్లి గ్రామాలలో ఇండ్లపై ప్రమాదకరంగా విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల మరమత్తుల పనుల కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే 4.03 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీరాముల పల్లె గ్రామం నుండి మ్యాదం పల్లి గ్రామం వరకు మూడు కిలోమీటర్ల దూరం రోడ్డు పనులు త్వరలో పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ డిఈ లు సుదర్శన్, గంగారం, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యుత్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## కోటిమహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వలక్ష్యం.

**- మహిళలే కేంద్రంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం.**

**- డిసిసి జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం.**

**- 4916 స్వశక్తి సంఘాలకు రూ.4.76 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.**

**సూర్య, రామడుగు**

తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందని కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. రామడుగుమండల కేంద్రంలోని వైశ్య భవన్ లో ఇందిరా మహిళా స్వశక్తి సంఘం మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన 4916 స్వశక్తి సంఘాల మహిళలకు రూ.4.76 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా అధ్యక్షుడుఎమ్మెల్యే మేడిపల్లి సత్యంమాట్లాడుతూ మహిళలే కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి తో 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలు వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని గొప్ప వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణితిరుమల తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ కోల రమేష్ తాసిల్దార్ ఎంపీడీవోఐకెపి వివిధ శాఖల అధికారులు, స్వశక్తి సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## చెల్పూర్ పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను ఆయన పరిశీలించారు. ఎన్.సి.డి క్లినిక్ లో రిజిస్టర్ లను పరిశీలించి బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎలాంటి మందులు ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్లను, రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే మందులను తీసుకొని లబ్ది పొందాలని అన్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను, దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఈసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు. రెఫరల్ కేసులను ఫాలోఅప్ చేస్తూ వారికి అవగాహన కలిగించాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందులను పరిశీలించి సిజేరియన్ కానుపు చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను, వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు, డాక్టర్ తులసీదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్‌ను విధుల నుండి తొలగించిన కలెక్టర్

**సూర్య, హుజురాబాద్**

తన విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ఒక గర్భిణీ స్త్రీ మృతికి కారణమైన హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్ నందిత రెడ్డిని విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని నెలల క్రితం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి సైదాపూర్ మండలం గొడిశాలకు చెందిన గర్భిణీ స్త్రీ ప్రసవం కోసం రాగా అప్పుడు విధులు నిర్వహిస్తున్న నందిత రెడ్డి నిర్లక్ష్యం వహించడంతో ఆమె మూడు రోజుల తర్వాత మృతి చెందింది. బంధువులు ఈ విషయం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా అధికారులు విచారణ జరిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎం అండ్ హెచ్ ఓ ఆమెను విధులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరల పంపిణీతో

# గ్రామాల్లో పండగ వాతావరణం

### - నిరుపేదలకు ఆర్థిక భరోసా సి ఎం ఆర్ ఎఫ్ - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పథకం, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలతో నేడు రాష్ట్రంలోనీ ప్రతి గ్రామం లో పండుగ వాతావరణం ఏర్పడిందని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. మంగళ వారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో జగిత్యాల అర్బన్ మండలానికి చెందిన 21 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడిం గ్ పత్రాలు, 9మంది కి మంజూరైన 9 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ చెక్కులు,7 గురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2లక్షల రూపాయలు విలువగల చెక్కులు,జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 13 మంకి ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా మంజురైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు,



69 మందికి మంజూరైన 69 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మీ చెక్కులు,50 మందికి సీఎం సహా య నిధి ద్వారా మంజూరైన 13 లక్షల రూపా యలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి చెక్కుల పంపి ణీ నిరుపేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుంద న్నారు. ఆరోగ్య శ్రీ లో వ్యాధుల చికిత్సకు అదనంగా వివిధ వ్యాధులను చేర్చి, ఆరోగ్య శ్రీ ఆసుపత్రులను పెంచడం జరిగిందనీ తెలిపారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, నూతన రేషన్ కార్డులు మంజూరు తో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయ న్నారు. రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యాలకు మంజూరు అయ్యాయి. ఇ జి ఎస్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు అత్యధికంగా జగిత్యాలకు మంజూ రు చేయటం జరిగిందనీ,నియోజకవర్గ అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్మో హన్, ఎంపీడీవోలు రమాదేవి,విజయ లక్ష్మి, ఎం పి ఓ వాసవి, నాయకులు దామోదర్ రావు,బాల ముకుందం,సురేందర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,మహేష్,రాజేశ్వర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, బిక్ష పతి, గంగాధర్, అర్బన్,రూరల్ మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, మహిళలు, యువకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పూరెల్ల శ్రీకాంత్ మృతి...

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రానికి చెందిన చెందిన పూరెల్ల శ్రీకాంత్ తో పాటు అతని స్నేహితుడు కనపర్తి అరుణ్ కలిసి మల్యాపూర్ గ్రామంలో అతని బంధువు దశ కర్మకి వెళ్లి తిరిగి రామ డుగు వస్తుండగా షానగర్ వద్దకు రాగానే గుర్తు తెలియని టిప్పర్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూవీరు ప్రయాణిస్తున్న పల్సర్ బైక్ నంబర్ TS02 EC 0923ను ఢీకొట్టాడు.దీంతో వారు కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విష యాన్ని కొలిపాక నవీన్ ఫోన్ ద్వారా తెలియజేయడంతో అక్కడికి చేరుకుని పరిశీలించగా శ్రీకాంత్ అరుణ్ గాయపడినట్టు గమనించి వారిని కరీంన గర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ నుంచి శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉండడంతోఆయనను హైదరాబాదు యశోద ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు.ఈ ప్రమాదంపై పూరెల్ల శ్రీకాంత్ భార్య పూరెల్ల సుకృత ఫిర్యాదు మేరకు, రామడుగు ఎస్సై రాజు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రామయ్యపల్లి, కలవచర్ల గ్రామాలలో ఇందిరమ్మ చీర ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు తాజా మాజా ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు దేవనూరి రజితశ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి లు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొప్పుల గణపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అరెల్లి శ్రీనివాస్ గౌడ్, సిపే పెంద్రు మనమ్మ, మాజీ వార్డు నెంబర్ దేవునూరి తరుణ్, రాజేష్, చెవుల కుమార్, రామయ్యపల్లె కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళా సంఘాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండచిలువను కాపాడిన అటవీశాఖ అధికారులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మండలం లక్ష్మీపురం గ్రామం చెరువులో మత్స్యకారుల వలలో చిక్కుకున్న కొండచిలువను అటవీశాఖ అధికారులు రక్షించారు. మంగళవారం ఊరు చెరువులో చేపల వేటకు వెళ్ళిన మత్స్యకారుల వలకు 8 అడుగుల పొడవు ఉన్న కొండచిలువ చిక్కింది.ఈ సమాచారాన్ని అటవీ శాఖ అధికారులకు చేర వేయడంతో జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని కొండచిలువను చేపల వల నుండి సురక్షితంగా బయటకు తీసి అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు. ఇక్కడ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవి కుమార్, బీట్ ఆఫీసర్ రవీంద్ర నాయక్‌లు ఉన్నారు.

## కాటమయ్య కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య రామడుగు**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్ప దండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం రామడుగు మండల కేంద్రంలో రామడుగు గీతా కార్మికుల కోసం 42 మందికి కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపి ణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, మార్కెట్ చైర్మన్ తిరుపతి,ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న,మాజీ ఎంపీపీ హరీష్ జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, రామడుగు మండల గౌడ సంఘం అధ్యక్షులు కత్తి మధు గౌడ్ మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహిళలపై హింసపై నివారణ పక్షోత్సవాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

మహిళా హింసపై ఈనెల 25 నుంచి డిసెంబర్ 10 వరకు మహిళలపై జరుగు తున్న జెండర్ బేస్డ్ వయి లెన్స్,నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడానికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క ఆదేశించారు.ప్రపంచ దేశాలు సైతం మహిళలపై జరిగే హింసను అరికట్టడం కోసం కృషి చేస్తున్నాయి.దీనిలో భాగంగా నవంబర్ 25న స్త్రీలపై హింస వ్యతిరేక దినోత్సవం నిర్వహించ బడుతుందని జిల్లా సంక్షేమ అధికారి పీ.లక్ష్మీరాజ్యం తెలిపారు.దీనిలో భాగంగా పితృస్వామ్య వ్యవస్థ మూలాలలో ఉన్నటువంటి అసమానతలు వివక్షను అంతం చేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ తాయని,మహిళల పైన హింసను అంతం చేయడానికి అంతర్జాతీయంగా అన్ని సంస్థలు నడుము కట్టాయని అందులో భాగంగా ప్రజలలో మార్పులు తీసుకొని రావడానికి చట్టపరమైనటువంటి రాజ్యాంగపరమైన రక్షణలో ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.సమాజంలో అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు మరింత అవగాహన కల్పించడానికి ఈ కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందని,పురుష భావజాలంలో మార్పులు తీసుకొని రావడానికి ప్రత్యేక కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా,నషాముక్త భారత అభియాన్ కోఆర్డినేటర్ జనార్ధన్,లీగల్ ఆఫీసర్ అంజయ్య,ప్రిన్సిపల్ శాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి...

### - మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్

**సూర్య మల్యాల**



మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమి టీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మహిళ ఉన్నతి – తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమములో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంరి ఆదేశాల మేరకు మంగళవారంముత్యంపేట కొండగట్టు మహిళ సమాఖ్య సంఘం ఆధ్వర్యములో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని శ్రీనివాస్ మల్లేష్ గౌడ్ చీరలు పంపిణి చేశారు ఈ సందర్భంగా చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీని వాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమంకోసం నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమములో మండల సీసీ మల్లేశం, మహిళ సమాఖ్య సంఘ అధ్యక్షులు సంత అన్విత రెడ్డి , గుర్రం లావణ్య గౌడ్ గ్రామ వి ఓ లు పొనుగంటి గంగ, సుధ, ఆకుల సుమలత, ఆకుల లత మహిళ సంఘా తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్ నార్లో మహిళలకు చీరలు పంపిణీ చేసిన జువారి నర్సింగ్ రావు

**సూర్య కోరుట్ల రూరల్**



యూసుఫ్ నగర్ గ్రామం లో ఇంది రమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి... గ్రామంలో ఈ మధ్యనే. డాంబర్ రోడ్డు వేయడం జరిగినది ఇట్టి కార్యక్ర మాలకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువాడి నర్సింగ్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. డాంబ ర్ రోడ్డుకు మాజీ మంత్రి వర్యులు. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు పేరును నామకరణం చేయడం జరిగంది ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి, కుట్ల మండల కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షుడు కొంతం రాజం, తిరుమల సత్యనారాయణ, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు. ముక్కెర లింబాద్రి, యూసుఫ్ నగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. గోప్ సురేష్, మాజీ ఎంపీటీసీ. ప్రియాంక సురేష్ గౌడ్, సరు గు, సురేష్, చొప్పరి నారాయణ, రాస మల్ల రాజేందర్, లింగంపల్లి రవి, లక్పతి, వెంకటస్వామి, గ్రామ మహిళలు. మరియు, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ. వివిధ హోదాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం అయిలాపూర్ గ్రామంలోని రైతు వేదికలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రాజ గౌడ్, హాజరయ్యారు. జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సెర్ప్ ఆద్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం లో 2766 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 58 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు.మహిళాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం మహిళలకు పెట్రోల్ బంక్ ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్, స్కూల్ యూనిఫామ్ లు, మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం అమలు చేయడం జరిగిందని తెలిపారు.వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, ఎంపిడివో రామకృష్ణ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం..

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం

### - రూరల్ ఏసీపీ కార్యాలయం తనిఖీలో సీపీ గౌష్ ఆలం ఆదేశాలు

**సూర్య కరీంనగర్**

గంజాయి రవాణా, అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం తరలింపు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని శాంతి భద్రతలు, క్రైమ్ రేటుపై అధికారులతో సమీక్ష



నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తును వేగవంతం చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే పెండింగ్ వారెంట్లను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజలకు పోలీసుల రక్షణ ఉందనే భరోసా కల్పించేలా 'విజిబుల్ పోలీసింగ్'పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ప్రతి నెలా వారి తాజా సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, రేషన్ బియ్యం దారి మళ్లింపు, పేకాట స్థావరాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. తరచుగా



ప్రమాదాలు జరిగే ప్రాంతాలను 'బ్లాక్ స్పాట్స్'గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల బారిన ప్రజలు పడకుండా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ కుమార్, ఇన్‌స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి (కరీంనగర్ రూరల్), సదన్ కుమార్ (తిమ్మాపూర్), బిల్లా కోటేశ్వర్ (కొత్తపల్లి), ప్రదీప్ కుమార్ (చొప్పదండి) ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## సీఎం రేవంత్ రెడ్డిని రియల్ ఎస్టేట్ వ్యాపారని సంబోధించిన

# కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

### - మాజీ సీఎం కేసీఆర్ పాస్ పోర్టుల దొంగని మరిచిపోతే ఎలా? - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్.**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రియల్ ఎస్టేట్ వ్యాపారని కించపరి చేట్లుగా మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ సీఎం కేసీఆర్ పాస్ పోర్టులు దొంగ అని మరిచిపోతే ఎలా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు. మంగళవారం కోరుట్లలో ఏర్పాటు చేసిన విలేకరులతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కు రాజకీయ పరిజ్ఞానం లేదని, ప్రజా సమస్యల పట్ల అవగాహన అసలే లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కుటుంబ అవసరాలు తీర్చుకున్నారుని హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ అభివృద్ధి ప్రజలకు వివరించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సంజయ్ కు అవగాహన లేక ఆవేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారని సీఎం రేవంత్ రెడ్డి ని కించపరిచేట్లుగా మాట్లాడన్నారు. మాజీ సీఎం కేసీఆర్ లాగా దొంగ పాస్ పోర్టులు సృష్టించి ప్రజలను మోసగించినట్లు కాదని గుర్తు చేశారు. స్థిరాస్తి వ్యాపారానికి చట్టబద్ధత ఉందనే కనీస పరిజ్ఞానం లేకుండా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం శోచనీయమన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ నిన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు నాయుడు ఎకరానికి 90పైసల చొప్పున పరిశ్రమల కోసం ఇస్తున్నాడని వారికి పరిశ్రమలు అవసరమని, కానీ తెలంగాణలో 6000 రూపాయలకు ఇస్తున్నాడని చెప్పాడని సంజయ్ అవగాహన ఉందో అర్థమవుతుందని, గతంలో బాలానగర్, జీడిమెట్ల తదితర ప్రాంతాలు పారిశ్రామిక వాడలుగా ఉన్నాయని హైదరాబాద్ అభివృద్ధి చెంది విస్తరణ జరిగిన నేపథ్యంలో పారిశ్రామిక వాడల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కాలుష్య నియంత్రణ మండలి కానివ్వండి ఇతరత్రా నిబంధనల మేరకు ప్రభుత్వ%శీ% ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశ్రామిక ప్రాంతాల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయడంలో భాగంగా పరిశ్రమల్ని తరలిస్తారని చెప్పారు. ఎమ్మెల్యే సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందో తనకు తానే చెప్పుకుంటున్నాడన్నారు. మెట్ పల్లి



ఖాదీ ప్రతిష్టానికి సంబంధించిన భూములు, జగిత్యాల జిల్లా పూడూరు గ్రామంలో దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఖాదీ బోర్డు కోసం కొనుగోలు చేసిన భూములు 10 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని మీ తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోటి పైచిలుకే మీ బంధువులకు అమ్మి వేశాడు అందులో ఎంత కమిషన్ తీసుకున్నారనేది జగమెరిగిన సత్యానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జవాబు చెప్పాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేట ప్రాంతంలో 100 కోట్లకు ఎకరం భూమి కానీ నేడు అదే కోకాపేటలో 170 కోట్లకు ఎకరం అమ్ముడుపోయిందని 100కోట్లకంటే 70కోట్లు ఎక్కువ వచ్చాయని దీన్ని విమర్శించిన సంజయ్ కి ఏమాత్రం అవగాహన ఉందో ప్రజలకు అర్థం అవుతుందని రియల్ ఎస్టేట్ వ్యాపారం హైదరాబాదులో అభివృద్ధి చెందినట్టే కదా అని అజ్ఞానంతో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతున్నారని జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు.

---

## ఎమ్మెల్యే సంజయ్ సీఎం రేవంత్ రెడ్డిని ఏకవచనం తో సంబోధించడం సరికాదు.

### - కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం

**సూర్య కోరుట్ల రూరల్**

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఏకవచనంతో సంబోధించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు. కోరుట్ల పట్టణంలో మంగళవారం ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంత రాజం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ గారు మీరు చదువుకున్నవారు, ఒక డాక్టర్ మీరు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని ఏకవచనంతో సంబోధించడం తగదు. మీయొక్క పదేళ్ళ పరిపాలన లో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారు. ఈరోజు ఏ గ్రామంలో చూసినా ఇందిరమ్మ ఇళ్ల తో పండుగ వాతావరణం కనిపిస్తుంది.. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేసినటువంటి ఇల్లు ప్రొసీడింగ్స్ కాపీలను మీరు పంపిణీ చేస్తూ రేవంత్ రెడ్డి ని విమర్శించడం విడ్డూరం అని అన్నారు. ఇకనైనా మీరు మాట్లాడే పద్ధతి మార్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ



కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య ,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ , అంబేద్కర్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు మధు,మరంపెల్లి ముత్తయ్య,మరంపెల్లి చిన్న ముత్తయ్య,బంగారు నాగరాజు, మోర్తాడి భరత్, మోర్తాడ్ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

---



## స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి


### - పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

### - పాత నేరస్తులను వెంటనే బైండోవర్ చేయాలి

### - లైసెన్స్ తుపాకులు డిపాజిట్ చేయించుకోవాలి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు సిపి కీలక ఆదేశాలు-

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ఆదేశించారు. మంగళవారం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సన్నద్ధత, శాంతిభద్రతల పరిరక్షణపై పలు కీలక సూచనలు చేశారు.?ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. గత ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని (%జశీఎవ శీట జశీఅఎబష్%) ఉల్లంఘించిన వారిని, అలాగే పాత నేరస్తులను గుర్తించి వారిని వెంటనే బైండోవర్ చేయాలి. కమిషనరేట్ పరిధిలో లైసెన్స్ కలిగిన తుపాకులను (%ఔమ్మజూశీఅం%) వెంటనే ఆయా పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయించుకోవాలి. గ్రామాల్లో బెల్టు షాపులను పూర్తిగా నిలిపివేయాలి. అక్రమ మద్యం రవాణా, నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలి. స్థానిక ఎస్.హెచ్.ఓ (%వాన్గూ%)లు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను, స్టేషన్లను స్వయంగా సందర్శించి, అక్కడ ఉన్న వసతులు మరియు భద్రతా పరమైన అంశాలను పరిశీలించాలి. గ్రామ పోలీస్ అధికారుల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. గ్రామాల్లో పోలీసుల సంచారం (Visible Policing) పెరిగేలా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల దృష్ట్యా ఎక్కడైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే స్పందించి, తక్షణమే చర్యలు (Immediate Action) తీసుకోవాలి.?ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలను విజయవంతం చేసేందుకు ప్రతి అధికారి బాధ్యతయుతంగా పని చేయాలని సిపి గౌష్ ఆలం సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనరేటులోని పోలీసు అధికారులందరూ పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

### - డైరెక్టర్ (ఈఅండ్ఎం) తిరుమలరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



యంత్రాలను పూర్తిస్థాయిలో విని యోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) ఎం.తిరుమల రావు అన్నారు. వారు మంగళవారం సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1 లోని ఎస్ %డ%డి, బేస్ వర్క్ షాప్, క్వారీలోని వ్యూ పాయింట్ లను సందర్శించి నడుస్తున్న పనులను పరిశీలించారు. తదుపరి సోలార్ ప్లాంట్ ను సందర్శించి పరిశీలించారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) గా పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారి ఏరియాకు విచ్చేసిన సందర్భంగా జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన ఓబి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని, యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించినందుకు అందుబాటులో ఉండేలా చూడాలని, పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఇంచార్జ్ ఎస్వోటు జిఎం బి.వి. సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్లు కె.వి.రామారావు, పాపయ్య, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సోలార్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్

- రెండు మూడు రోజుల్లో ప్లాంట్ ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి
- రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణిలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్)
- మందమర్రి సింగరేణి సోలార్ ప్లాంట్‌లో ఏర్పాటు - ఏడాదికి 90 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్ సద్వినియోగం
- సుమారు 70 లక్షల రూపాయల వరకు ఆదా - ట్రయల్ రన్ విజయవంతం కావడంతో సింగరేణి వ్యాప్తంగా
- బీఈఎస్ఎస్ ల ఏర్పాటుకు సన్నద్ధం - సీఎండీ నేనావత్ బలరాం నాయక్







సూర్య, సెంటినరీ కాలనీ

పగటిపూట ఉత్పత్తి జరిగే సోలార్ విద్యుత్తులో వినియోగించబడని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్ కి సరఫరా చేయకుండా, బ్యాటరీలో నిలువ చేసుకొని, అవసరమైనప్పుడు వాడుకునే అవకాశం కలిగించే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను రాష్ట్రంలోనే తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించనున్నారు. పునరుత్పాదక విద్యుత్ పెంపుదల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న విశేషమైన కృషిలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియాలో గల తన 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు అనుబంధంగా ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) ను ఇటీవల ఏర్పాటు చేసింది. ఇది ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన ప్రయోగాత్మక ప్లాంట్. దీనిని రెండు మూడు రోజుల్లో ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**- బీఈఎస్ఎస్ ఎందుకు? ఉపయోగం ఏమిటి?**

రాష్ట్ర ప్రభుత్వం సౌర విద్యుత్ కు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని సింగరేణి తో సహా పలు రాష్ట్ర సంస్థలు సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. సింగరేణి సంస్థ ఇప్పటికే తన ఏరియాల్లో 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇవి సమర్థంగా పని చేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ విధంగా ఉత్పత్తి చేసే విద్యుత్తును తెలంగాణ ట్రాన్స్ కో గ్రిడ్ ద్వారా అనుసంధానం చేసి సరఫరా చేస్తున్నారు. అయితే సింగరేణిలో డిమాండ్ లేని సమయాల్లో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్ ను గ్రిడ్కు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. ఇలా మిగిలిపోయిన సోలార్ విద్యుత్తును పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ద్వారా నిల్వ చేసి గరిష్ట విద్యుత్ వినియోగం ఉండే సమయంలో కంపెనీ అవసరాలకు వినియోగించడం జరుగుతుంది.సాంకేతికపరంగా బీఈఎస్ఎస్ అత్యాధునికమైన సోలార్ విద్యుత్ నిల్వ మరియు పొదుపు వ్యవస్థగా పేర్కొనవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం వారు త్వరలో పెద్ద ఎత్తున సుమారు 250 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సంకల్పించిన నేపథ్యంలో మందమర్రిలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 1 మెగావాట్ బ్యాటరీ ఎనర్జీ సిస్టం ఒక తొలి అడుగు గా భావించవచ్చు. సుమారు 2.73 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వలన సింగరేణి సంస్థ ఏడాదికి సుమారుగా వినియోగించబడని 9.1 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకుంటూ 70 లక్షల రూపాయల వరకు ఆదా చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో అనేక సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఉన్నప్పటికీ తొలిసారిగా బీఈఎస్ఎస్ ఏర్పాటు చేసే అవకాశం తమకు కల్పించినందుకు సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు లకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో సింగరేణి వ్యాప్తంగా అనువైన చోట్ల ఈ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రధానదారులలో వీధికుక్కల స్వైరవిహారం

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని ప్రధానదారులలో వీధికుక్కల స్వైర విహారం చేస్తున్నాయని తాజా మాజీ వార్డ్ మెంబర్ పెరుమాండ్ల లావణ్య ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో గుంపులుగుంపులుగా తిరుగుతూ పలువురిపై కుక్కలు దాడి చేస్తున్నాయని, ప్రధానంగా చిన్న పిల్లలు, వృద్ధులపై కుక్కలు దాడులకు ఏగబడుతున్నాయని అన్నారు. కుక్కల దాడిలో ఎంతోమంది గాయపడి దవాఖానల పాలవుతున్నారని, దీనికితోడు కుక్కలు రోడ్లపై తిరుగుతూ వాహనచోదకులకు అడ్డు వస్తుండడంతో వాహనాలపై నుంచి పడి పలువురు గాయపడిన సంఘటనలు ఉన్నాయని, గ్రామంలో చెత్తను ఎప్పటికప్పుడు తొలిగించకపోవడంతో చెత్తకుప్పలను వీధి కుక్కలు ఆవాసాలుగా మార్చుకుంటున్నాయని ఆరోపించారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా తయారైందని, ఎప్పుడు ఎక్కడి నుంచి ఏ కుక్క వస్తుందోనన్న భయంతో జనాలు కాలం వెళ్లదీస్తున్నారన్నారు. వీధి కుక్కల భయానికి ఇంటి నుంచి కాలు బయట పెట్టాలంటేనే ప్రజలు జంకుతున్నారని తెలిపారు. వీధి కుక్కల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గ్రామాల్లో వీధి కుక్కలను నియంత్రించి వాటి భారీ నుంచి జనాలను కాపాడాలని తాజా మాజీ వార్డ్ మెంబర్ పెరుమాండ్ల లావణ్యప్రసాద్ డిమాండ్ చేశారు.

## పూరెల్ల శ్రీకాంత్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బండి

సూర్య రామడుగు

రామడుగు మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పూరెల్ల శ్రీకాంత్ 35 సోమవారం రాత్రి షానగర్ బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిశాఖ మంత్రి బండి సంజయ్ రామడుగు మండల కేంద్రానికి వచ్చి శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మండల గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎం కు ఆత్మీయ సన్మానం

సూర్య, సెంటినరీ కాలనీ



మంగళవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ ఉపరితల గనుల (ఓ.సి.పి) ల విభాగం జనరల్ మేనేజర్ డి.వి.ఎస్.సూర్య నారాయణ రాజు ను డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు లు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.వి.ఎస్.సూర్య నారాయణ రాజు సింగరేణి సంస్థలో 39 సంవత్సరాల 8 నెలల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎంలు బండి సత్య నారాయణ, బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ విఫాటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, రాజేంద్ర కుమార్, రాజారెడ్డి, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, ఐలయ్య, చంద్ర శేఖర్, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తుమ్మనపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో హరీష్ రావు పూజలు

సూర్య హుజురాబాద్ రూరల్

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం మాజీ మత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరీష్ రావుకు ఆలయ పూజారులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం తీర్థ ప్రసాదములు ఆయనకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో హరీష్ రావు వెంట హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## ఘనంగా మార్కెట్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు జన్మదిన వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ రాజమల్లు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ప్రజా సేవలో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగేటి రామచంద్రం, నాయకులు సొన్నాయి టెంకం ప్రేమ్ సాగర్, తాండ్ర సురేష్, మద్దుల నరేష్, ఎనగంటి నవీన్, పొట్యాల నరసయ్య, బొంకూరి రాజయ్య, కొంతం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో హోమాలు

**- కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు**

సూర్య - సుల్తానాబాద్



సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రి నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో భాగంగా మంగళవారం హోమాలు... కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. హోమాల్లో పలువురు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కుంకుమ పూజ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అలాగే గణపతి, సుబ్రహ్మణ్య అయ్యప్ప స్వామి దేవతాహోవనములు, మంత్రపుష్పం లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్టు వ్యవస్థాపకులు, చైర్మన్ సాయిరి పద్మ మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు ఘనంగా నివసిస్తున్నారు. బుధవారం అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని సాయిరి పద్మ మహేందర్ కోరారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు, గురుస్వామి మిట్టపల్లి మురళీధర్ , యంత్ర ప్రతిష్టాపకులు , ఆధర్వణ వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ శర్మ , ఆలయ పురోహితులు గూడ రమేష్ శర్మ , శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ మారవేణి లచ్చయ్య , ఆలయ చీఫ్ అడ్వైజర్ కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), ముస్త్యాల రవీందర్, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నిరసన గళం

సూర్య-గోదావరిఖని



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని నిరసిస్తూ సింగరేణి వ్యాప్తంగా నిరసనలు మొదలయ్యాయి. కార్మిక వర్గం మోడీ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తోంది. సింగరేణి వ్యాప్తంగా బిఎంఎస్ మినహా మిగతా కార్మిక సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడి సింగరేణి గనులు, డిపార్ట్మెంట్ లలో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన గళం విప్పారు. ఈ సందర్భంగా జిడికె-2 ఇంక్లయిన్ బావికి వచ్చిన తెలం గాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, రామ్మూ ర్తి, వడ్డేపల్లి శంకర్, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, ఐ ఎన్ టియుసి గుండేటి శ్రీనివాస్, సిఐటియు నాయకులు మెండ శ్రీను, టీబీ జీకేస్ శేషగిరి కార్మికులకు నల్ల బ్యాడ్జిలు పెట్టి నాలుగు లేబర్ కోడ్స్ పత్రా లను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మిర్యాల రాజి రెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసి, బడా పెట్టుబడి దారుల ప్రయోజ నాల కోసం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసి కార్మిక చట్టాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు సంఘాల నాయకులు ఉప్పులేటి తిరుపతి, పొన్నాల వెంకటయ్య, సిరిపురం నరసయ్య, అనవేని శంకర్, మీసరాజు, దేవేందర్, భాస్కర్, టిప్పు, రాజు, ప్రసాద్, ప్రవీణ్, ప్రదీప్, మధు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ**

**సూర్య, వేములవాడ:**



మహిళల ఆర్థికాభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద ఎస్ హెచ్ జీలకు చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ ఉం జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులు**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ. 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు. మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొండి రాజు, చెలకల తిరుపతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల క్షేత్రస్థాయి పరిశీలన

**- ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్స్ తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి....అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత**

**సూర్య, కోరుట్ల టౌన్..**

కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత అన్నారు.మంగళవారం రోజున కోరుట్ల మండలంలోని జోగన్ పల్లి మరియు రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావర ణంలో మార్పులు సంభవిస్తున్నా దృష్ట్యా రైతులు ధాన్యం ఆరబోసుకుని తేమ శాతం వచ్చేలా సహకరించాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.దళారులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు.ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేందుకు రైస్ మిల్లర్స్ అందరూ సహకరించాలన్నారు.మిల్లర్స్ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నాణ్యమైన గోనె సంచులు పంపాలని అన్నారు.తేమ శాతంలో తేడాలు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు.రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు,సెంటర్ ఇంచార్జులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన చేసిన మంత్రి...

**సూర్య, గొల్లపల్లి:**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామం విద్యుత్ వైర్లు, విద్యుత్ స్థంభాల పనులకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. మంగళవారం రోజున ధర్మపురి నియోజకవర్గంలో 140 గ్రామాలు గాను 4.03 కోట్ల నిధులు మంజూరు కాగా మొదటగా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె ఎస్సీ కాలనీ లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. శ్రీరాములపల్లె, దట్నూరు,గొల్లపల్లి గ్రామాలలో ఇండ్లపై ప్రమాదకరంగా విద్యుత్ తీగలు, విద్యుత్ స్థంభాల మరమత్తుల పనుల కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే 4.03 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందిని తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీరాముల పల్లె గ్రామం నుండి మ్యాడం పల్లి గ్రామం వరకు మూడు కిలోమీటర్ల దూరం రోడ్డు పనులు త్వరలో పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ డిఈ లు సుదర్శన్, గంగారం, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, విధ్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుప్త నిధుల పేరుతో మోసం...

**- 4లక్షలకు టోకరా...-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**

**- నిజామాబాద్ లో ఘటన- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్సై**

**సూర్య, కోనరావుపేట**

ఇంట్లో బంగారు నిధులున్నాయని మాయమాటలు చెప్పి అమాయక యువకుడి వద్ద రూ.4 లక్షలకు టోకరా వేసిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.... కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన దుగ్గ వేణు అనే వ్యక్తి ఇంటి వద్దకు పెద్దూరుకు చెందిన మేకల నరేష్, కడవంచ ప్రసాద్, సదుల దేవేందర్, సదుల రాజేశం అనే నలుగురు వ్యక్తులు వచ్చి మీ ఇంట్లో బంగారం నిధులు ఉన్నాయని నమ్మబలికి, వాటిని తవ్వి వెలికి తీసేందుకు పూజలు చేయడానికి పెద్ద మొత్తంలో ఖర్చవుతుందని నమ్మబలికారు. వేణు వద్దా పలు మార్లు రూ .4లక్షల 8 వేలు తీసుకొని ఇంట్లో పూజలు చేసినట్లు నటించి మోసం చేశారు.తర్వాత మొహం చాటేయడంతో మోసపోయానని తెలుసుకున్న వేణు మంగళవారం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాడు.మోసం చేసిన నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో అన్ని గనులపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేసి మెమోరండం అందచేశారు. కేంద్రం అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్లను బేషరతుగా రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కార్మిక సంఘాల పాత్ర లేని చట్టాల మార్పు, సవరణలను వ్యతిరేకిద్దామని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్జీ-3 ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఏం.ఆర్.సి రెడ్డి, టిబిజికెఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసి విద్యార్థుల పై ఎందుకింత నిర్లక్ష్యం

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలోని బీసి హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందడం లేదని అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నిర్వాహకులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నరాన్న వార్తా కథనం పై అధికారులు స్పందించక పోవడం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. బీసి విద్యార్థుల హాస్టల్ పై పట్టనట్లు వ్యవహరించడం పై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయ పరిస్థితి నెలకొంటె తప్ప అధికారులు స్పందించరా అంటూ పలు విధాల ప్రశ్నలకు దారితీస్తోంది. ఈ విషయం పై అధికారులు స్పందించకపోతే పెద్దఎత్తున నిరసన చేపడతామని బీసి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.

## చెక్‌డ్యాంల అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని బండి సంజయ్ డిమాండ్

**- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ పంపిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణలో చెక్‌డ్యాంల నిర్మాణంలో చోటుచేసుకున్న భారీ అవకతవకలు, నాసిరకం పనులపై వెంటనే సమగ్ర విచారణ ప్రారంభించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ రాశారు.కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో నిర్మించిన అనేక చెక్‌డ్యాంలు వరుసగా కూలిపోతుండటం, ప్రజాధనం నీటిపాలవ్వడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని లేఖలో పేర్కొన్నారు. తాజాగా జమ్మికుంట మండలం తనుగుల-గుంపుల చెక్‌డ్యాం కూలిపోవడం, 2021 వరదల్లో మరెన్నో డ్యాంలు ధ్వంసం కావడం నాణ్యత లేమిని ధృవీకరిస్తున్నాయని తెలిపారు. మానేరు నదిపై నిర్మించిన 57 చెక్‌డ్యాంలకు రూ.287 కోట్లు చెల్లించిన వ్యవహారంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు పురోగతి లేకపోవడం ఆశ్చర్యకరమని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలనలోనే కాకుండా ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కూడా కాంట్రాక్టర్లు, నేతలు నాణ్యతను పక్కన పెట్టి కమీషన్ల దందా నడిపారని ఆరోపించారు. చెక్‌డ్యాంల కూలివేతకు కారణమైన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, నష్టపోయిన ప్రజాధనాన్ని తిరిగి వసూలు చేసేందుకు వారి ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని చెక్‌డ్యాంల నిర్మాణాలు, నిధుల వినియోగంపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణకు సీఎం ఆదేశించాలని కోరారు.

## మల్లన్నపల్లి సర్పంచ్ రేసులో బుద్ధార్తి మధు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలం లోని మల్లన్నపల్లె గ్రామ సర్పంచ్ రేసులో పాల్గొనడానికి బుద్ధార్తి మధు ఉత్సాహాన్ని చూపిస్తున్నాడు. గ్రామం అభివృద్ధి చెందాలంటే సమర్థుడైన సర్పంచ్ ని ఎన్నుకోవాలని, ఓటు ఒక వజ్రాయుధమని, ఆ ఓటుతో సమర్థుడైన సర్పంచ్ని ఎన్నుకొని గ్రామ తలరాతను మార్చవచ్చని, అలాంటి విలువైన ఓటుతో తనను గెలిపిస్తే పల్లె అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని అన్నారు.

## పలు గ్రామాల్లోఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య ఎలిగేడు**

మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సమైక్య సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ చేసినట్లు ఏపీఎం గీత తెలిపారు. మండలంలోని 22 గ్రామైక్య సంఘాల పరిధిలో 5495 చీరలు రాగ వాటిని 12 గ్రామాల్లో 22 మంది వి వో ఎ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీ సీ పద్మ,వివో అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షునిగా సత్యనారాయణ గౌడ్

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో రాయికల్ మండల శాఖ నూతన అధ్యక్షునిగా గుర్రం సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పుర్రె రమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం నుంచి రావలసిన 5 డిఎలు,పి ఆర్ సి ని ప్రభుత్వం త్వరగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి చెరుకు మహేశ్వర్ శర్మ,భీమనాతి లక్ష్మయ్య లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బట్టు కిరణ్,వేముల మధు,కొండూరి రజినీకాంత్, జయ దేవ వర్మ,జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 83 రోజుల శుభముహూర్తాలకు విరామం

**- శుక్ర మూఢం పై అర్చకుల వివరణ**

**సూర్య, శంకరపట్నం**

శుక్ర మౌఢ్యమి (మూఢం) ప్రారంభమవడంతో వచ్చే 83 రోజుల పాటు శుభకార్యాలు లేవని మొలంగూర్ గ్రామానికి చెందిన శివప్రసాద్ అర్చకులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 17 వరకు శుక్ర మూఢ ప్రభావం కొనసాగుతుందని అన్నారు. శుభకార్యాలకు అధిపతులుగా భావించే గురు, శుక్ర గ్రహాలు ఈ మూఢకాలంలో సూర్యునికి సమీపంగా రావడం వల్ల శక్తి కోల్పోతాయని, అందుకే వివాహాలు, గృహప్రవేశాలు, ఎంగేజ్ మెంట్స్, బోర్లు తవ్వించడం, పుట్టు వెంట్రుకలు తీయడం వంటి శుభకార్యాలు నిర్వహించరాదని వివరించారు.